PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 69, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 29 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## నేనే రాజునైతే సీన్ వేరేలా ఉంటుంది

● అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



● దేశానికి డెమోక్రట్లు అత్యంత ప్రమాదకరమని.. తనపై జరిగిన హత్యాయత్నానికి ఒకరకంగా వాళ్లే కారణమని ఆరోపించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశానికి డెమోక్రట్లు అత్యంత ప్రమాదకరమని.. తనపై జరిగిన హత్యాయత్నానికి ఒకరకంగా వాళ్లే కారణమని మిగతా 2లో

## పోరు ఆపితే తెరుస్తాం

● హార్మూజ్ జలసంధిని దిగ్బంధం నుంచి విముక్తి కల్పించి యుద్ధానికి చరమగీతం పాడితే హార్మూజ్ జలసంధి గుండా విదేశీ వాణిజ్యనౌకల రాకపోకలకు మార్గం సుగమం చేస్తామని ఇరాన్ కొత్త ప్రతిపాదనలను తెరమీదకు తెచ్చింది.



హార్మూజ్ జలసంధిని దిగ్బంధం నుంచి విముక్తి కల్పించి యుద్ధానికి చరమగీతం పాడితే హార్మూజ్ జలసంధి గుండా విదేశీ వాణిజ్యనౌకల రాకపోకలకు మార్గం సుగమం మిగతా 2లో

## న్యాయవ్యవస్థపై గౌరవం.. కానీ సత్యాగ్రహం తప్పదు: కేజ్రీవాల్


● ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ , మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మంగళవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించారు.

● మహాత్మా గాంధీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ , మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మంగళవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. మహాత్మా గాంధీ స్మారకం వద్ద మిగతా 2లో

## ‘ఇది కూటమి ప్రభుత్వం సృష్టించిన సంక్షోభం’



❈ పక్క రాష్ట్రాల్లోనూ, దేశంలోనూ ఎక్కడ లేని పెట్రోల్, డీజిల్ కొరత ఏపీలోనే ఎందుకు వచ్చిందని నిలదీశారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి.

❈ కావాలనే ఏపీలో పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించిందని, అందుకు కూటమి ప్రభుత్వమే కారణమని ధ్వజమెత్తారు.

❈ ఏపీలోని పెట్రోల్, డీజిల్ సంక్షోభంపై తాడేపల్లి నుంచి మాట్లాడిన సజ్జల.. ‘పెట్రోల్,డీజిల్ కొరతలో ఏపీలో ప్రజా జీవనం స్తంభించింది.

పక్క రాష్ట్రాల్లోనూ, దేశంలోనూ ఎక్కడ లేని పెట్రోల్, డీజిల్ కొరత ఏపీలోనే ఎందుకు వచ్చిందని నిలదీశారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. మిగతా 2లో

### గూగుల్ రాక ఏపీకి గేమ్ ఛేంజర్ :

## డేటా గేట్‌వేగా విశాఖ

**ఏపీకి వచ్చే ప్రతి పరిశ్రమకూ అండగా ఉంటాం**

**భారత గ్రోత్ ఇంజిన్‌గా గూగుల్**

**అంతర్జాతీయ డేటా గేట్‌వేగా విశాఖ**

**బంకుల వద్ద రద్దీ తగ్గాలి.. అవసరమైతే ఆ సిస్టమ్ పెట్టండి**

★ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదొక మరచిపోలేని రోజని, గూగుల్ సంస్థ రాకతో రాష్ట్ర భవిష్యత్తు పూర్తిగా మారిపోబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు.

★ తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు.

★ ఒకప్పుడు కేవలం సెర్చ్ ఇంజిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన గూగుల్, నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది అని చంద్రబాబు కొనియాడారు.

★ గూగుల్‌తో పాటు పోర్టుల రంగంలో దిగ్గజ సంస్థ అదానీ, కమ్యూనికేషన్ రంగంలో అగ్రగామి ఎయిర్‌టెల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.

★ నిరంతరం కొత్త ఆలోచనలు చేసే ఈ మూడు సంస్థల రాక ఏపీకి ఒక ‘గేమ్ ఛేంజర్’ అని ఆయన అభివర్ణించారు.




ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదొక మరచిపోలేని రోజని, గూగుల్ సంస్థ రాకతో రాష్ట్ర భవిష్యత్తు పూర్తిగా మారిపోబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు.తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు.ఒకప్పుడు కేవలం సెర్చ్ ఇంజిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన మిగతా 2లో

## ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవాలి



⌘ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు తగిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిక

⌘ పహల్గామ్ ఉగ్రదాడి యావత్ మానవాళిని కుదిపేసిందని వ్యాఖ్య

⌘ ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామన్న రాజ్‌నాథ్ సింగ్

ఉగ్రవాదులకు సాయపడుతూ, ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) వెనుకాడకూడదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోక మిగతా 2లో

### ఇంధన అక్రమాలపై ఉక్కుపాదం..

## పక్కదోవ పట్టిస్తే కఠిన చర్యలే

**కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు**

● రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత, బంకుల నిర్వహణపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

● ఇంధనాన్ని పక్కదోవ పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



ఇంధన సమస్యపై మంత్రి నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధనాన్ని పక్కదోవ పట్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు ఉన్నా సరే.. మిగతా 2లో

## దేశం గర్వించదగ్గ విజనరీ లీడర్.



చంద్రబాబు విజన్ కు హ్యాట్సాఫ్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే గ్లోబల్ ‘ఐటీ పట్నం’గా అవతరించబోతోందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రశంసించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే గ్లోబల్ ‘ఐటీ పట్నం’గా మిగతా 2లో

### కూటమి నేతలు, డీలర్లు కుమ్మక్కై

## దోపిడీకి పాల్పడుతున్నారు

**ఇంధన కొరత కృత్రిమం.. దోపిడీ కోసమే**

● ఏపీలో పెట్రోల్, డీజిల్ కొరత కృత్రిమమేనన్న జగన్

● ఈ సంక్షోభంతో రైతులు, ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వ్యాఖ్య

● ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరిక



రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది సహజంగా ఏర్పడిన సంక్షోభం కాదని, కూటమి నాయకులు, పెట్రోల్ బంకుల డీలర్లు కుమ్మక్కై సృష్టించిన కృత్రిమ కొరత అని సంచలన ఆరోపణలు చేశారు. సమస్య వచ్చినప్పుడు దాన్ని మిగతా 2లో

## ‘దేశంలో ఎక్కడా లేని కొరత ఏపీలోనే ఎందుకు?’



❖ కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శిని కలిసిన అవినాశ్ రెడ్డి

❖ రాష్ట్రంలో 70 శాతం పెట్రోల్ బంకులు నో స్టాక్ బోర్డులు పెట్టాయని వెల్లడి

❖ రైతులు, ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన

ఏపీలో కొనసాగుతున్న ఇంధన సంక్షోభంపై వైసీపీ తన పోరాటాన్ని ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లింది. పార్టీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ఈరోజు కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్‌ను కలిసి రాష్ట్రంలోని పరిస్థితులపై ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో సుమారు 70 శాతం పెట్రోల్ బంకులు ‘నో స్టాక్’ బోర్డులు పెట్టాయని, మిగతా 2లో

➤ ఉక్కు నగరం ఇకపై ‘డేటా సిటీ’గా మారుతుందన్న మంత్రి లోకేశ్

➤ విశాఖను ట్రిలియన్ డాలర్ ఎకనామిక్ రీజియన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి

➤ కొందరు కేసులు వేసి ప్రాజెక్టును అడ్డుకోవాలని చూశారని పరోక్ష విమర్శలు

➤ విశాఖపట్నం తర్లువాడలో ‘గూగుల్ ఏఐ డేటా హబ్’ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు.

➤ ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు గూగుల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

➤ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ ఐటీ ముఖచిత్రాన్ని మార్చేసే దిశగా గూగుల్ ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో కీలక ప్రసంగం చేశారు

### ఉక్కు నగరం నుంచి డేటా సిటీగా విశాఖ..

## చరిత్ర సృష్టిస్తున్నాం

**విశాఖ స్టీల్ సిటీ నుంచి గ్లోబల్ ఏఐ హబ్‌గా మారింది: మంత్రి లోకేష్**

**పెట్టుబడులతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోంది: మంత్రి లోకేశ్**

**విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్‌కు శంకుస్థాపన**

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ**




విశాఖపట్నం తర్లువాడలో ‘గూగుల్ ఏఐ డేటా హబ్’ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు మిగతా 2లో

### ఎక్కడా లేని ఇంధన కొరత

## ఏపీలోనే ఎందుకొచ్చింది?




⏩ ఇంధన సంక్షోభంపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన వైఎస్ షర్మిల

⏩ రూ.500 డీజిల్ కోసం ఆక్వా రైతు పడిన ఆవేదనను ప్రస్తావించిన వైనం

⏩ ఇది రైతును రక్షించే ప్రభుత్వమా, భక్షించే ప్రభుత్వమా అని ప్రశ్న

రాష్ట్రంలో తీవ్ర ఇంధన సంక్షోభం ఏర్పడిందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రూ.500 డీజిల్ కోసం మిగతా 2లో

## టీ కొత్తపల్లి గ్రామంలో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం




యాడికి ఏప్రిల్ 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక:మండలంలో గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు యాడికి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. టీ కొత్తపల్లి గ్రామంలో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం ద్వారా విత్తనాలను నాటే విధానం పరిశీలించడం జరిగింది, ఎల్ ని నో ప్రభావంగా తక్కువ వర్షపాతం వచ్చే సూచన ఉన్నందున రైతు సోదరులు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం ద్వారా 16 నుంచి 25 రకాల విత్తనాలను పొలాల్లో వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. అలాగే యాడికి రైతు సేవ కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్లో ఎల్ నినో ప్రభావం కారణంగా స్వల్పకాల పంటలైన జొన్న, సజ్జ, కొర్ర పంటలు వేసుకున్నట్లయితే ఖర్చు తక్కువ పరిమిత ఆదాయం వచ్చే అవకాశం ఉందని అలాగే రైతులకు జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద పి ఆర్ జి రకం కందులు రైతులకు ఇచ్చారు, అలాగే సుఫలా ఫర్టిలైజర్స్ దుకాణంలో తనిఖీ చేసి రికార్డులను మరియు నిల్వలను పరిశీలించి రైతులకు నాణ్యమైన ఎరువులను విత్తనాలు పురుగు మందులను అందించాలని రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## రాయలసీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసిపికి లేదు

**– రాయలసీమకు సాగునీరు త్రాగునీరు అందించిన చరిత్ర చంద్రబాబుకే ఉంది**

**– వై ఎస్ జగన్ హయాంలో సీఎంగా రాయలసీమ అభివృద్ధికి ఏమి చేశాడో చెప్పండి**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాయలసీమకు సాగు, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించగల నాయకత్వం నారా చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్యే పల్లె సింధూర స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పోలవరం సహా ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాయలసీమ రైతుల కోసం చేయాల్సిన కీలక ప్రాజెక్టులు నిలిచి పోయాయని, దాంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత ఐదేళ్లలో రాయలసీమ అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం చేసిన కృషి ఏమిటో ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రశ్నించారు.సాగునీటి సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందిన వైసీపీ నేతలు ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. రాయలసీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసిపికి లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వెనుకబడిన రాయలసీమ జిల్లాలైన అనంతపురం, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య ,కడప ,కర్నూల్ ,నంద్యాల జిల్లాలకు హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చి 4, లేక 5 సార్లు చెరువులను నింపిన చరిత్ర కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అత్యంత కరువు ప్రాంతమైన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్లో రూ.30 వేల కోట్లు నిధులు కేటాయించి ఈ ప్రాంత రైతులను ఆర్థికంగా అనుకునేందుకు బృహత్తరమైన పథకాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. అంతే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులను ఆదుకునేందుకు పంట పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటా రూ. 20వేలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులకు డ్రిప్పు స్ప్రింకర్లు కూడా రాయితీతో అందించలేకపోయారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు డ్రిప్పు , స్ప్రింకర్లు ను ఎస్సీలకు 100 శాతం ఇతర రైతులకు 90 శాతం రాయితీతో అందించామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనిచేస్తోందని, రాయలసీమలో సాగునీటి వనరులను అభివృద్ధి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాయలసీమ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పునరుద్ఘాటించారు.

# రాష్ట్ర భవితను మార్చే అతిపెద్ద అడుగు

**: ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**– ఒప్పందం కుదిరిన 6 నెలల్లోనే శంకుస్థాపన జరపడం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు నిదర్శనం**

**– క్వాంటం వ్యాలీ, గూగుల్ ఏఐ డేటా హబ్ లతో రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్తు**

**– ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్**

**– విశాఖ గూగుల్ ఏఐ డేటా సెంటర్ కు శంకుస్థాపనపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం**

ఏలూరు, నేటి శుభోదయ ::: ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో గత అక్టోబర్ లో ఒప్పందం చేసుకోగా, కేవలం ఆరు నెలల్లోనే ఆ సంస్థ కార్యాలయానికి శంకుస్థాపన జరగడం సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రివర్యులు లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు నిదర్శనం అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో నిర్మించబోయే గూగుల్ ఏఐ డేటా సెంటర్ కు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ పుట్టా మహేష్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గూగుల్ హైపర్ స్కేల్ క్లౌడ్ సామర్థ్యాలతో నిర్మించబోయే ఏఐ డేటా సెంటర్ రాష్ట్ర అభివృద్ధిలో ఒక గేమ్ చేంజర్ గా మారనుందన్నారు. గూగుల్ డేటా హబ్ పనులు మొదలవ్వటం,



తాజాగా మరో ప్రఖ్యాత ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ విస్తరణ, శాశ్వత కార్యాలయ నిర్మాణానికి భూములు కేటాయించడం వంటి చర్యలతో రాష్ట్ర ఐటీ పరిశ్రమ రూపు రేఖలు మారనున్నా యన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఐటీ సంస్థలను, పరిశ్రమలను తీసుకువచ్చి హైదరాబాద్ ను చంద్రబాబు నాయుడు ఏ విధంగా అభివృద్ధి చేశారో గతంలో చూశామని, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు యువనేత నారా లోకేష్ ప్రత్యేక దృష్టికి సారించడంతో అనేక సంస్థలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ, నైపుణ్య అవకాశాలు లభించబోతున్నాయన్నారు. పరిశ్రమలు తీసుకురావడంతోపాటు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి వారు ప్రపంచ స్థాయి అవకాశాలను అందుకునే విధంగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని, అంతేగాకుండా పాఠశాల స్థాయి నుంచి ఏఐ పాఠ్యాంశాలను స్కూల్ సిలబస్ లో చేర్చుతున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సంస్థ రానున్న ఐదు ఏళ్లలో సుమారు 1.35 లక్షల కోట్ల పెట్టుబడి విశాఖలో పెట్టనుందన్నారు. భారతదేశంలో ఈ కంపెనీకి ఇప్పటివరకు పెట్టిన అన్నిటికంటే ఇదే అతిపెద్ద పెట్టుబడి కాబోతోంది, ఇక్కడ నుంచి 12 దేశాలతో సబ్ సీ- కేబుల్ విధానం ద్వారా అనుసంధానం జరుగుతుందని, దీనితో విశాఖ గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా మారనుందని సంతోషం వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తూ, మొన్న అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ టెస్ట్ బెడ్ ప్రారంభించడం, నేడు విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేయటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్ లకు, రాష్ట్రంలోని విద్యావంతులైన లక్షలాదిమంది యువత తరపున, వారి తల్లిదండ్రుల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, ఆంధ్ర ప్రదేశ్ మీదుగా నాలుగు బుల్లెట్ రైల్ కారిడార్లు వస్తాయని, వచ్చే జూన్ నుంచి విశాఖ కొత్త రైల్వే జోన్ ప్రారంభం అవుతుందని ప్రకటించిన కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## కొడిమి జర్నలిస్ట్ కాలనీలో మే 1ఒకటో తేదీ నుంచి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం

**10 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల వరకు పాల్గొనవచ్చు – ప్రతిభను గుర్తించేందుకే శిక్షణా శిబిరం – మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ డబ్లూజేయు, చైర్మన్, ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్**







అనంతపురం, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో అనంతపురం రూరల్ మండలంలోని కోడిమి గ్రామం కొడిమి జర్నలిస్ట్ కాలనీలో మచ్చా క్రికెట్ అకాడమీ నందు ఈనెల ఏప్రిల్ 26వ తేదీ నుంచి జిల్లాలోని క్రికెట్ నేర్చుకోవాలని క్రికెట్ లో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆసక్తి ఉన్న చిన్నారులు జర్నలిస్టుల పిల్లలకు బాలురకు, మహిళా క్రికెట్ పై ఆసక్తి ఉన్న చిన్నారులకు ప్రత్యేక వేసవి ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ డబ్లూజేయు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ చైర్మన్ ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ తెలిపారు. జిల్లాలో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఆసక్తి కల యువ క్రికెటర్లకు క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న పిల్లలను, వర్కింగ్ జర్నలిస్టు పిల్లలను ఉత్తమ క్రికెటర్లను తయారు చేయాలన్న లక్ష్యంతో వారికి మంచి శిక్షణ ఇచ్చి క్రికెటర్లుగా తయారు చేయాలన్న ఉద్దేశంతోనే జిల్లాలోని ప్రతిభ ఉన్న జర్నలిస్టు పిల్లలను, ఆసక్తి ఉన్న యువ క్రికెటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతిభ ఉన్న వారిని గుర్తించేందుకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. 10సంవత్సరాల నుంచి 25సంవత్సరాల లోపు ఉన్న యువకులందరూ ఈ ఉచిత క్రికెట్ శిక్షణలో పాల్గొనవచ్చునని అందరూ ఉపయోగించు కోవాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు.రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలో కొడిమి జర్నలిస్టు కాలనీలో ఆసక్తిగల యువ క్రికెటర్లకు చిన్నారులకు జర్నలిస్టుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఉచితంగా క్రికెట్ శిక్షణ శిబిరం నిర్వహించడం ఒక్క రూపాయి కూడా డబ్బు తీసుకోకుండా ఉచితంగా క్రికెట్ నేర్పించడం జరుగుతుందని రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇటువంటి ఉచిత క్రికెట్ శిక్షణ లేదని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఎక్కడ క్రికెట్ శిక్షణ జరిగిన డబ్బులు వసూలు చేస్తారని అన్నారు. అటువంటిది జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 10 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాలు లోపు ఉన్న బాల బాలికల క్రికెటర్లు వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరికీ కొడిమిలో ఉచితంగా క్రికెట్ శిక్షణ ఇస్తున్నామని అన్నారు క్రికెట్ అంటే వ్యాపారంగా మారి పేదవాడికి అందుబాటులో లేకుండా అయినటువంటి ఈ పరిస్థితుల్లో ఉచితంగా నేర్పించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చా అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రస్తుతమున్న సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లాలో ఉన్న క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న చిన్నారులందరూ వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికలు, సబ్ ఎడిటర్ల పిల్లలు యూట్యూబ్ ఛానల్స్ పిల్లలు ఇతర మీడియాకు సంబంధించిన వారందరూ ఈ ఉచిత శిక్షణలో పాల్గొనవచ్చునని మచ్చా రామలింగారెడ్డి అన్నారు.క్రికెట్ కు అవసరమైన క్రికెట్ సామాగ్రి క్రీడాకారులకు ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఉచితంగా ఇస్తుందని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న బాల బాలికలు ఈనెల 30వ తేదీ సాయంత్రంలోపు కొడిమి జర్నలిస్టు కాలనీలో క్రికెట్ అకాడమీలో నేరుగా వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని ఆధార్ కార్డు ఉంటే చాలని మచ్చా తెలిపారు. ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరం అనంతరం క్రికెటర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు సీనియర్ క్రికెటర్లతో క్రికెట్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తామని శిక్షణను ఇవ్వడానికి సీనియర్ క్రికెటర్లను ఎంపిక చేయడం జరిగిందని మచ్చా రామలింగారెడ్డి వివరించారు. క్రికెట్ నేర్చుకోవాలని ఆసక్తి గలవారు ఆధార్ కార్డు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ఈనెల 22 తారీకులోపుకె.విజయరాజు ఏపీ జేడీఎస్, జిల్లా కార్యదర్శి కి కొడిమి జర్నలిస్ట్ కాలనీలో అప్లికేషన్లు ఇవ్వాలి. సెల్ నెంబర్ 9490062555 ఇతర వివరాలకు సంప్రదించవచ్చునని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు.

# అందరికీ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ తల్లి

అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి , "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: అర్ధరాత్రి రెండుగంటల సమయంలో వర్షంలో తడిసిన వ్యక్తి "అమ్మా సీతమ్మ తల్లి ఆకలేస్తుందమ్మా" అని పిలవగానే ఎంతో ఆప్యాయంగా వంటచేసి అన్నం పెట్టి, దుప్పటి ,వస్త్రాలు ఇవ్వగలిగిన ఔదార్యవతి డొక్కాసీతమ్మ తల్లి వర్ధంతి ఏప్రియల్ 28. డొక్కా సీతమ్మ తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్రాపురం తాలుకా , మండపేట గ్రామంలో 1841, అక్టోబరు రెండోవారంలో జన్మించారు. ఈమె తండ్రి అనుపిండి భవానీశంకరం, తల్లి నరసమ్మ లు. సీతమ్మ తండ్రి శంకరం ని గ్రామస్తులు 'బువ్వన్న' గారనే పేరుతో పిలుస్తుండేవారు. దానికి కారణం ఆయన అడిగిన వారందరికీ 'బువ్వ'(అన్నం) పెట్టటమే. అటువంటి తండ్రికి కూతురిగా జన్మించిన సీతమ్మ అన్నార్తుల ఆకలిని తీర్చిన మహా ఇల్లాలు. విద్యావాసనలు లేని సాధారణ గృహిణి ఆమె.బాల్యంలో సీతమ్మ కి తల్లితండ్రులు కథలు, పాటలు, పద్యాలు అన్నింటినీ నేర్పారు. ఆ రోజుల్లో స్త్రీలు విద్య నేర్చుకునే అవకాశాలు సరిగా లేకపోవడంతో ప్రాచీన సంప్రదాయాలకు తలవంచి పెద్దబాలశిక్ష వంటి గ్రంధాన్ని కూడా పూర్తిగా అధ్యయనం చెయ్యకుండా నే పెళ్ళికి సిద్ధపడాల్సి వచ్చింది. సీతమ్మ బాల్యంలోనే ఆమె తల్లి నరసమ్మ మరణిస్తే, ఇంటిని చక్కదిద్దే భారం సీతమ్మ మీద పడింది. దానిని ఒక పవిత్రమైన బాధ్యతగా ఆమె స్వీకరించింది. గోదావరి నదీ పరీవాహక ప్రాంతంలోని కొన్ని గ్రామాలను లంక గ్రామాలని అంటారు. అటువంటి ఒక లంక గ్రామం లంకగన్నవరం. ఆ గ్రామంలో డొక్కాజోగన్న పంతులు గారనే పెద్ద ధనవంతుడు ఉండేవాడు. ఆయన ధనవంతుడే కాకుండా పెద్ద రైతు కూడా. వీటన్నిటినీ మించి మంచి వేదపండితుడు. బువ్వన్న సీతమ్మను డొక్కా జోగన్న కిచ్చి అతి వైభవంగా వివాహాన్ని జరిపించారు. సీతమ్మ అత్తవారింట్లో అడుగు పెట్టగానే ఆమె ఇంటి పేరు 'డొక్కా' గా మారింది. ఆమెలో సహజంగా ఉన్న ఉదారగుణం, దాతృత్వం రోజు రోజుకూ పెరగసాగాయి. జోగన్న, సీతమ్మ ల దాంపత్యం అన్యోన్యమైనది. ఆ పుణ్య దంపతులను చూసి చుట్టుపక్కల గ్రామాల వారందరూ గొప్పగా చెప్పుకునే వారు. ఆప్యాయతా, ఆదరణలకు నిలయంగా వారి ఇంటిని గురించి ఆచుట్టుపక్కల గ్రామస్తులందరూ ఆ రోజుల్లో గొప్పగా చెప్పుకునేవారు. లంక గ్రామాలకు చేరుకోవాలంటే, నేటికీ కూడా పడవే ముఖ్యమైన ప్రయాణ సాధనం. జోగన్న గ్రామమైన లంక గన్నవరం త్రోవలో ఉండటంచేత, చాలామంది ప్రయాణీకులు వారి ఇంటనే భోజనాలు చేసేవారు. ఏ వేళ అతిధులు వచ్చినా వారికి అన్నపానాదులు లేవని చెప్పకుండా వారికి సకల మర్యాదాలు చెయ్యటం ఒక పవిత్రకార్యంగా ఆ దంపతులు స్వీకరించారు.అచిరకాలంలోనే ఉభయ గోదావరి జిల్లాలలో 'అపర అన్నపూర్ణ' గా సీతమ్మ పేరుపొందారు. లంక గ్రామాలకు తరచుగా వరదల వల్ల ప్రమాదాలు ఏర్పడేవి. నిలువ నీడలేని బాధితులను ఆదుకొని వారికి వసతి, భోజన సదుపాయాలను నిరాటంకంగా ఏర్పాటు చేసే ఉదాత్త గుణశీల సీతమ్మ . మగవాడు సంపాదించి ఎంత తెచ్చినా, ఔదార్యం లేని స్త్రీ ఉంటే ఆ సంపాదనకు అర్థం, పరమార్థం ఉండవు. అన్నదానం చేసి మానవతకు అర్థం చెప్పిన మహిళాశిరోమణి సీతమ్మ. అలా అచిరకాలంలోనే ఆమె ఖ్యాతి భారతదేశమంతా వ్యాపించటమే కాకుండా, ఆంధ్ర దేశపు కీర్తిని ఇంగ్లండు వరకు వ్యాపింపజేసిన మహా ఇల్లాలు సీతమ్మ . అన్నం పెట్టేటప్పుడు ఆమె చూపే మాతృప్రేమ మరువరానిది.ఆవిడ జీవితమంతా మాతృప్రేమను పంచిన మహనీయురాలు గొప్ప నిరతాన్నదాత. వచ్చిన వాళ్లకి లేదనకుండా అన్నం పెట్టేవారు. ఆవిడ ధృతి, దీక్ష ఎంత గొప్పవంటే – ఆవిడ జీవితములో ఒకేఒక్కసారి అంతర్వేది లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికని బయలుదేరారు. బయలుదేరి, గోదావరి వంతెన వద్ద పల్లకి ఆపారు. ఆవిడ పల్లకిలో కూర్చునారు, బోయీలు అలసిపోయి గట్టు మీద కూర్చున్నారు. అటుగా పి.గన్నవరం వైపు వెళ్ళిపోతున్న ఒక బృందంలో పిల్లలు ఆకలి అని ఏడుస్తుంటే, పెద్దవాళ్ళు "ఒక్క అరగంట లో గన్నవరం వెళ్లిపోతాం, అక్కడ సీతమ్మ మనకు అన్నం పెడతారు" అని మాట్లాడుకోవటం విన్నారు సీతమ్మ. వెంటనే ఆవిడ అంతర్వేది వెళ్ళటం మానేసి, పల్లకి వెనక్కి తిప్పెయ్యండి. వీళ్ళకి అన్నం పెట్టాలి అని వెనుకకు వెళ్ళిపోయారు. ఇది ఆమె ఆమె ఔదార్యానికి ఓ మచ్చుతునక. నిరంతర అన్నదానంతో ఆఖరికి ఆవిడ పరిస్థితి ఎక్కడికి వెళ్లిపోయిందంటే, అందరికీ పెట్టి పెట్టి, ఆ దంపతులకి తినటానికి ఏమీ లేకుండా పోయింది.ఒకానొకప్పుడు ఆవిడ భర్త "ఎందుకు ఇంకా ఈ




అన్నదానం? మనకి కూడా తినటానికి ఏమీ లేదు. వచ్చి ఎవరైనా తలుపుకొడితే సిగ్గేస్తోంది! పెట్టడమా మానవు! ఇంత అన్నం పప్పైనా పెడతావు. " అన్నారు. దానికి ఆవిడ "నేను నిస్వార్థముగా పెట్టేటప్పుడు, వచ్చిన వారు తింటున్నప్పుడూ వచ్చినదీ, తింటున్నదీ శ్రీ మహా విష్ణువని నమ్మి పెట్టాను. ఎవరిని నమ్మి నేను పెట్టానో వాడు పెట్టే చేతిని ఎందుకు నరికేస్తాడు? మనకీ వాడే పెడతాడు" అని చెప్పింది. తరువాత ఒక రోజు సాయంకాలం ఇన్నాళ్ళ నుంచీ దున్నుతున్న అదే పొలానికి వెళ్లి సీతమ్మ భర్త గునంతో తవ్వుతున్నారు. గునపానికి ఏదో తగిలి ఖంగుమంది. ఆయన మట్టి తీసి చూస్తే ఒక బిందె కనపడింది. బిందె మూత తీస్తే, దాని నిండా బంగారు నాణాలే. ఆ బంగారు కాసుల రాశులతో మళ్లీ రొజూ కొన్ని వందల మందికి అన్నదానం చేసారు. ఆశ్చర్యం ఏమిటంటే బ్రిటిష్ చక్రవర్తి తూర్పు గోదావరి జిల్లా కలక్టరుకి డొక్కా సీతమ్మ ఫోటో తీసి పంపించమని ఉత్తరం వ్రాసాడు. దేనికి అంటే "నాకు పట్టాభిషేకము జరిగేటప్పుడు ఆవిడకు నమస్కారం పెట్టాలి. కానీ ఆవిడ సముద్రము దాటి రారు కాబట్టి, ఆ సమయములో ఒక సోఫా వేసి, ఆవిడ ఫోటో అందులో పెట్టి, ఆవిడకు నమస్కారము పెట్టి అప్పుడు పట్టాభిషేకము చేసుకుంటా" అని వ్రాసాడు. తూర్పు గోదావరి జిల్లా కలక్టరు ఫోటోగ్రాఫర్ ని తీసుకుని ఆవిడ దగ్గరకు వెళ్తే, "నేను ఈ సన్మానాల కోసం, ఫోటోల కోసం, నమస్కారాల కోసం అన్నదానం చెయ్యలేదు. విష్ణు మూర్తికి అన్నం పెడుతున్నాని పెట్టాను. దీనికి ఫోటోలు పట్టభిషేకలు ఎందుకు, వద్దు" అన్నారు ఆవిడ. "అమ్మ ఇది బ్రిటిష్ ప్రభువుల ఉత్తరం. మీరు తీయించుకోకపోతే నా ఉద్యోగం తీసేస్తారు" అని ఆ కలక్టరు చెబితే, "నీ ఉద్యోగం పోతుంది అంటే, తీయించుకుంటా, నువ్వు అన్నం తినాలి" అని ఆమె ఫోటో తీయించు కున్నారు . బ్రిటిష్ చక్రవర్తి నిజంగానే ఒక సోఫాలో ఆవిడ ఫోటో పెట్టి, నమస్కరించి, పట్టాభిషేకం చేసుకున్నాడు. ఆవిడకి పంపించిన పత్రం కూడా ఇప్పటికీ ఉంది. ఒక మనిషి నిస్వార్థముగా, ధృతితో, పట్టుదలతో లక్ష్య సిద్ధి కోసం పాటుపడితే, వారు ఎంత ఎత్తుకైనా ఎదుగుతారు, వారిని దైవం కూడా నిరంతరం కాపాడుతారు. దీనికి డొక్కా సీతమ్మ జీవితమే నిదర్శనం. అన్నదానాన్ని మించిన దానంలేదని చెప్పటమే కాకుండా నిస్వార్థంగా జాతి, కుల, మత విచక్షణ చూపించకుండా అన్నార్తులందరికీ మాతృప్రేమను పంచి జీవితాన్ని చరితార్థం చేసుకున్న 'అపర అన్నపూర్ణమ్మ'మన డొక్కా సీతమ్మ. ఈ జాతిరత్నం 1909 ఏప్రియల్ 28న శివైక్యం చెందారు.ఈమె జీవిత చరిత్రను గురించి నేటి తరానికి తెలియచేయటం, ఆమె చేసిన నిస్వార్థ సేవలను గుర్తుచేసి ఆమె చరిత్రనుండి స్ఫూర్తివంతుల ను చేయటమే ఆమహనీయురాలికి మనం ఇవ్వగలిగే ఘనమైన నివాళి అర్పిద్దాం.

## 'హెచ్.పి.వి.వాక్సిన్ తో ఆడపిల్లలను కాపాడుకుందాం ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 28 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ): కేన్సర్ బారిన పడకుండా హెచ్.పి.వి వ్యాక్సిన్ రక్షణగా నిలుస్తుందని, 14ఏళ్ళ లోపు వయసున్న ఆడపిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ ఇచ్చి భవిష్యత్తు లో సర్వైకల్ క్యాన్సర్ రాకుండా కాపాడుకోవాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక రవి మాధవ్ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్, స్పిరిట్ క్లబ్, ఫెమినా క్లబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం హెచ్.పి.వి. వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవకు మారుపేరైన లయన్స్ క్లబ్ వారు సుమారు 160 మంది ఆడపిల్లలకు ఈ సేవాశిబిరం లో వ్యాక్సిన్ అందజేయడం అభినందనీయమని అన్నారు.సర్వైకల్ కాన్సర్ నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషికి సహకారం అందిస్తున్న లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు. కలుషిత ఆహారం తినడం ద్వారా క్యాన్సర్ వస్తుందని, ఈ విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. క్యాన్సర్ వైద్యం ఎంతో ఖరీదైందని, కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటాయని అన్నారు. ప్రతి ఒక్కరు అవగాహనతోఉండాలని,క్యాన్సర్ మహమ్మారి బారిన పడకుండా ఆహారపు అలవాట్లలో జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ జిల్లా గవర్నర్ పాపారావు నాయుడు, మణింద్ర, త్రిమూర్తులు, పెదప్రోలు భాస్కర్,వైద్యులు చిట్యాల సురేంద్ర, నార్ని భవాజీ, చిట్యాల పద్మిని చిట్యాల సురేంద్ర కుమార్, అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, గోగు కిరణ్,సత్తి జగన్మోహన్, ఆకుల మోహన్ రాధిక, గారపాటి శ్యామల కుమారి, నున్న శ్రీ నాగలక్ష్మి, సుంకర యేసు, అడ్డు రంజిత్, అప్పన వెంకట సత్య రమేష్ కుమార్, పెద్ద బోలు భాస్కర్, కూటమి నాయకులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పెరుగుతున్న కులాంతర వివాహాల నూతన వరవడి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రస్తుత సమాజంలో నేటి యువత కులాంతర వివాహాలపై ఆసక్తి మొగ్గు చూపుతున్నారు . అందుకు ప్రధానమైన కారణం కొన్ని కులాలలో మహిళల సంఖ్య తక్కువగా ఉండటం తో ఏ కులమైన పర్వాలేదని అమ్మాయి దొరికితే చాలని అదే అదృష్టంగా భావించి కులాంతర వివాహాలపై ఆసక్తిని కనపరుస్తున్నారు కులాంతర వివాహాలు ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులు అనుగుణంగా వివాహాలు అధికమవుతున్నాయి. ముఖ్యంగా సాఫ్ట్వేర్ రంగంలో ఉన్న యువతీ యువకులు ఆర్థిక భద్రతతో పాటు ఉద్యోగ భద్రతను దృష్టిలో ఉంచుకొని యువతీ యువకులు ఏ కులస్తుడైన పరవాలేదని తమ ఉద్యోగ సమఉజ్జీలను ఎన్నుకుంటున్నారు. సమాజంలో వస్తున్న మార్పులు దృశ్య తల్లిదండ్రుల సైతం తమ పిల్లల్ని భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సౌలభ్యం ఉద్యోగ భద్రత మంచి నడవడిక గల ఏ కులస్తుడినైనా యువతీ యువకుల వివాహాలను అంగీకరించి అంగరంగ వైభవంగా వివాహాన్ని జరుపుతున్నారు. పిల్లల సైతం పెద్దవారి మనోభావాలకి అనుగుణంగా నడుచుకోవడం జరుగుతుంది. మరి కొందరు తల్లిదండ్రులు వెనక ఆస్తి అవసరం లేకున్నా ఉద్యోగ హోదాను బట్టి వచ్చే ఆదాయాన్ని బట్టి వివాహాలకు అంగీకరిస్తున్నారు. కొందరు యువతీ యువకులు ఉద్యోగాలు చేస్తూ ఒకరి భావాలు ఒకరు కలిసిన తర్వాత కొన్ని సంవత్సరాల తర్వాత వివాహాలు చేసుకుంటున్నారు. సాఫ్ట్వేర్ రంగంలోనే కాక అనేక ఉద్యోగ రంగాలలో వారి వారి వృత్తులను బట్టి ఉద్యోగాన్ని బట్టి పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి సమాజాన్ని ఎదిరించి నిలగల నిలబడగల మనో నిబ్బరాన్ని కలిగి ఉండి సమవుజ్జి లైన్ ఉద్యోగులను చిన్నగాని పెద్దగాని వివాహాలు చేసుకుంటూ ఆనందమైన ఆనందమయమైన జీవితాన్ని గడుపుతున్నారు. కొందరు వివాహం లేటయినా తల్లిదండ్రులు ఒప్పందంతో అనుమతితో వేచి చూసి కులాంతర వివాహాలు చేసుకుంటున్నారు.. అమ్మాయిల కొరత మూలం ఏ కులమైన అమ్మాయి నైనా ఆస్తిపాస్తులు లేకుండా ఎదురు ఖర్చులు అన్ని తామై అబ్బాయిలు అబ్బాయిలు తల్లిదండ్రులు దగ్గరుండి వివాహం జరుపుతున్నారు. మరికొందరైతే ఆస్తిపాత్రులే ఆస్తిపాస్తులు లేకున్నా ఉన్నత చదువులను ఉన్న ఏ కులమైన అమ్మాయి నైనా ప్రేమించి పెద్దల అంగీకారంతో అందరి ఆమోగ్య గ్యంతో వివాహాలు చేసుకుంటున్నారు. పెద్దల అంగీకారం లేకపోయినా యువతి యువకులు కులాంతర వివాహం చేసుకున్నప్పటికీ కొంతకాలం అనంతరం తల్లిదండ్రులు అర్థం చేసుకొని వారే వారిని ఆదరిస్తున్నారు. సమాజంలో మార్పు రావడానికి ఇది ఒక శుభసూచకంగా చెప్పవచ్చు ఏది ఏమైనప్పటికీ కులాల అంతరాలు తొలగిపోవడానికి ఈ కులాంతర వివాహాలు మార్గదర్శకంగా నిలుస్తాయని భావితరాలకు సూచనగా చెప్పవచ్చు నవ సమాజ నిర్మాణం కోసం ఈ కులాంతర వివాహాలు ఆదర్శప్రాయమని అభినందనీయమని చెప్పవచ్చు. సమాజంలో వస్తున్న నీకొద్ది మార్పులు రేపటి యువతనానికి యువతీ యువకులకు ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించడానికి ఉపయోగింగా ఉంటుందని ఆశిద్దాం మరి.

## వాహనదారుల సమస్యలపై తాసిల్దార్ కు అర్జీ సమర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



యాడికి ఏప్రిల్ 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : వాహనదారుల సమస్యలపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో యాడికి తాసిల్దార్ కి అర్జీ సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా డీజిల్ లేక వాహనదారులు, రైతులు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మొన్నటిదాకా గ్యాస్ కోసం బారులు తీరే వారు ఇప్పుడేమో డీజిల్ కోసం బారులు తీరుతున్నారు.అధికారులు చూస్తే డీజిల్ కొరత లేదు అని పేపర్లలో ప్రకటిస్తున్నారు. నిజ నిర్ధారణ కోసం స్వయంగా మేము డీజిల్ బంకులోకి పోయి చూస్తే పెట్రోల్ ఉంది కానీ డీజిల్ లేదు అంటున్నారు.డీజిల్ లేక తోటలకు ట్యాంకర్లతో నీళ్లు తోలుకొని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు రవాణా వ్యవస్థ ఇబ్బంది పడుతుంది.దయచేసి పై సమస్యలను పరిగణలోకి తీసుకొని డీజిల్ కొరతను నియంత్రించాలని తమరి ద్వారా కలెక్టర్ ని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ,మండల అధికార ప్రతినిధి చిటికెల చిరంజీవి మాదిగ,ప్రధాన కార్యదర్శి జానకి రాముడు మాదిగ, శ్రీనివాసులు మాదిగ, కంబన్న మాదిగ, విశ్వం మాదిగ,రాజేష్ మాదిగ,నారాయణస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ కుటుంబం



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- సీనియర్ ఐఏఎస్ అధికారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ భార్య, కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఇంద్రకీలాద్రిని సందర్శించారు. ఆలయ ఈ.ఓ శీనానాయక్ సి.ఎస్ కు అధికారిక లాంఛనాలతో దర్శన ఏర్పాట్లు చేసారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య ఆధ్వర్యంలో సి.ఎస్ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు సి.ఎస్ దంపతులకు, కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు సి.ఎస్ కు అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేసి గౌరవించారు.

## పన్ను చెల్లింపులపై ప్రభుత్వం కల్పించిన రాయితీని సద్వినియోగం చేసుకునేందుకు రేపే చివరి అవకాశం



: వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- పన్ను చెల్లింపులపై ప్రభుత్వం కల్పించిన రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు రేపే చివరి అవకాశం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మఃగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరమునకు ఉన్న పన్ను బకాయిలను ఏక మొత్తంలో చెల్లించి 50% వడ్డీ రాయితీని పొందవచ్చని అలాగే 2026- 27 ఆర్థిక సంవత్సరమునకు ముందస్తుగా ఇంటి పన్ను, ఖాళీ స్థల పన్ను చెల్లించి 5% రాయితీని పొందవచ్చని, ఈ అవకాశం ఈ నెల 30 వరకు మాత్రమేనని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని, ప్రజల సౌకర్యార్థం పన్ను చెల్లింపులు కేంద్రాలు ఉదయం 8 గంటలనుండి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయని కమిషనర్ అన్నారు.

## విజయవాడ తో పాటు స్వచ్ఛ షహర్ జోడీలు కూడా స్వచ్ఛ సర్వేక్షన్ లో ముందంజలో ఉండాలి



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో స్వచ్ఛ షెహార్ జోడీల కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2024 -25 లో ఉత్తమ ర్యాంకులున్న నగరాలకు తక్కువ ర్యాంక్ ఉన్న నగరాలను జతపరుస్తూ స్వచ్ఛ జోడిలుగా కేంద్ర ప్రభుత్వం వారిని ప్రకటించింది.అందులో భాగంగా విజయవాడకు చింతలపూడి, సామర్లకోట, ఆకివీడు, నర్సాపూర్, గొల్లప్రోలు, నగరాలను విజయవాడకు జతపరిచి, విజయవాడతో పాటు ఆ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు కూడా అభివృద్ధి చెందేటట్టు చర్యలు తీసుకోవాలని, విజయవాడ వారికి సహకరిస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ లో ముందుంజలో ఉన్నందుకు విజయవాడ కు ఉన్న ప్రణాళికను వారికి కూడా తెలియపరుస్తూ, వారిని కూడా స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ స్థానం కైవసం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించగా, అందుకు అనుగుణంగా ప్రకటించిన నాటి నుండి నేటి వరకు విజయవాడ నగరపాలక సంస్థ, సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ జోడి షహర్ల అభివృద్ధిని, స్వచ్ఛ సర్వేక్షన్ లో వాటి పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రధాన అంశాలైన పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ, వ్యర్థ పదార్థాల నిర్వహణ, నగర అందం, వాల్ పెయింటింగ్ వంటి అంశాలపై చర్చించారు. మెంటీ సిటీలైన స్వచ్ఛ షెహార్ జోడీలకు ఎటువంటి సహకారం కావాలన్నా విజయవాడ నగరపాలక సంస్థ కచ్చితంగా సహకరిస్తుందని అన్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ నుండి జోడి షహర్ లకు తమ సిబ్బందిని పంపించి వారికి సహకారాన్ని అందిస్తారని, స్వచ్ఛ సర్వేక్షన్ 2025 -26 లో ఉత్తమ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు వారికి అవసరమైన దిశ నిర్దేశం చూపిస్తున్నాం అని కమిషనర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) పి.సత్యకుమారి, చింతలపూడి కమిషనర్ ఏ.రాంబాబు,ఆకివీడు కమిషనర్ జి. కృష్ణమోహన్, నరసాపూర్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, గొల్లప్రోలు కమిషనర్ పి. శ్రీనివాసులు , సామర్లకోట కమిషనర్ ఏ. శ్రీవిద్య, సిబ్బంది, పాల్గొన్నారు.

## పార్కుల అభివృద్ధి, నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం

వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- వేసవి సెలవల్లో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు పార్కుల అభివృద్ధి, నిర్వాహణలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ముత్యాలంపాడు, సత్యనారాయణపురం,

గాంధీనగర్, హనుమాన్ పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పార్కుల అభివృద్ధి మరియు నిర్వహణ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో, చిన్నారులకు వేసవి సెలవులు ఉంటాయి కాబట్టి ప్రజలు పార్కులలో ఎక్కువ సమయాన్ని గడిపేలా ఆహ్లాదకరమైన వాతావరణంలో పార్కులను ఉంచాలని, నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ, వసతుల నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని అధికారులను ఆదేశించారు. సత్యనారాయణపురంలోని ఏఎస్ఆర్ పార్క్ ను పరిశీలించి ఓపెన్ జిమ్ అందుబాటులో ఉన్నందున ప్రజలు ఈ వేసవిలో ఉపయోగించేలా చర్యలు తీసుకోవడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏమన్నా మరమ్మతులు ఉన్నచో వెంటనే వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గవర్నర్పేటలోని గోరా పార్క్ పరిశీలించి అక్కడ వారు కూర్చునేందుకు సౌకర్యాలు పెంచి అందంగా ఆహ్లాదంగా మార్చేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి హనుమాన్ పేటలోని చిత్తూరి విశ్వేశ్వరయ్య పార్క్ పర్యటించి అక్కడ పిల్లల కోసం క్రికెట్ ఆడుటకు నెట్టును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేసవి దృశ్య ప్రతి పార్కును అధికారులు పర్యవేక్షించి ఎటువంటి మరమ్మతులు లేకుండా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## గూగుల్ డేటా సెంటర్ ద్వారా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు

విజయవాడ నగరానికి 2150 ఇంధనం ట్యాంకుల రాక: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ వల్ల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను లక్షల సంఖ్యలో ఉద్యోగాలను రాష్ట్రంలోని యువత పొందుతుందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. గూగుల్ సెంటర్‌కు అనుసంధానంగా ఏర్పడే పరిశ్రమలు, కంప్యూటర్ సెంటర్ల వల్ల మన యువతకు ఉద్యోగాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తూర్పులోని 8వ డివిజన్‌లో ఎమ్మెల్యే గద్దె పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ సుమారు లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలతో వైజాగ్‌లో గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని, మన రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని తెలిపారు. ఈ గూగుల్ సెంటర్ ద్వారా ప్రపంచం మొత్తం ఒక గ్రామంగా మారుతుందని, అలాంటి సెంటర్ కు వైజాగ్ వేదిక కావడం తెలుగు వారందరూ గర్వించవలసిన విషయం అన్నారు. ఈ గూగుల్ సెంటర్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇక్కడి యువతకు కూడా వేల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని వివరించారు. అంత ప్రాధాన్యత ఉన్న గూగుల్ సెంటర్‌ను మన రాష్ట్రానికి తీసుకువచ్చిన విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని అంశాల్లోనూ ముందంజలో ఉంచడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నారా లోకేష్ లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆ లక్ష్యాన్ని అనతి కాలంలోనే చేరుకుంటారని గద్దె ధీమా వ్యక్తం చేశారు. నగరంలో డీజిల్, పెట్రోల్‌కు కొరత వచ్చి ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కృత్రిమ కొరతతో పాటుగా కొంత ఇంధనం నిల్వలు లేకపోవడం వల్ల డిమాండ్ ఏర్పడిందని, చంద్రబాబు నాయుడు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సుమారు 2150 ముడి చమురు ట్యాంకులు విజయవాడ నగరానికి రానున్నాయని అధికారులు చెప్పారన్నారు. గతంలో మాదిరిగానే పెట్రోల్, డీజిల్‌ను వినియోగదారులకు అందుతుందని, ఎవరూ ఆందోళన చెందనవసరంలేదని గద్దె చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రమేష్, చెన్నుపాటి ఉషారాణి, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, మల్లెల రామకృష్ణ, గద్దె రంగారావు, మెరకనపల్లి నాగేశ్వరరావు, పడాల గంగాధర్, తంగిరాల రాజా, కాట్రపతి జ్యోతి, తత్రముడి యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## యనమలకుదురు శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ కేశినేని చిన్ని దంపతులు



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- విజయవాడ సమీపంలో ఉన్న యనమలకుదురులో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామిని కేశినేని చిన్ని దంపతులు మంగళవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎంపీ చిన్ని సతీమణి జానకి లక్ష్మి కి ఘన స్వాగతం పలికారు ఆలయ అధికారులు సిబ్బంది మేళతాళాలతో స్వామివారిని దర్శించుకునే ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ విజయవాడ చుట్టుపక్కలే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వచ్చి దర్శించుకునే అనేక ప్రధాన ఆలయాల్లో యనమలకుదురు శివాలయం కూడా ప్రత్యేకమైనదని తెలియజేశారు ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుంటే మనసంతా ప్రశాంతంగా ఉంటుందని స్వామి అనుగ్రహం ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు తన పార్లమెంటు పరిధిలో మరింత అభివృద్ధి జరగాలని ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారుఈ కార్యక్రమంలో కేశినేని కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- కృష్ణాజిల్లా ఠాగూర్ గ్రంథాలయం ఆధ్వర్యంలో విజయవాడ కాకాని భవన్ లో వేసవి శిక్షణ శిబిరం నీ జ్యోతి ప్రజ్వలన చేసి ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంతో కీలకమైన వేదికలని అన్నారు ఇవి కేవలం పుస్తకాలను ఇచ్చే స్థలాలే కాకుండా సాంస్కృతిక మానసిక సృజనాత్మక వికాసానికి కేంద్రాలుగా మారాయని తెలిపారు తాను చిన్నప్పుడే ఠాగూర్ గ్రంథాలయానికి వచ్చానని గుర్తు చేశారు.ఎంతో చరిత్ర గల ఈ గ్రంథాలయాన్ని ఇంకా అదనపు వసతులు కల్పించి రేనోవేషన్ను ఎంపీ లార్డ్స్ నుండి చేయిస్తానని వెంటనే తనకు ఏం కావాలో తెలియజేయాలని చెప్పారు చిన్ననాటి నుండే పుస్తక పఠనం ప్రతి ఒక్క విద్యార్థి అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంఎస్ బేగ్, మాజీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మహానీయురాలు డొక్కా సీతమ్మ 117వ వర్ధంతి సందర్భంగా క్యాన్సర్ హాస్పిటల్‌లో రోగులను పరామర్శించి ఫ్రూట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- పడవల రేవు ఎజ+ క్యాన్సర్ హాస్పిటల్‌లో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహానీయురాలు డొక్కా సీతమ్మ 117వ వర్ధంతి సందర్భంగా ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు రోగులను పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు, రోగులకు ధైర్యం చెప్పుతూ, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, వైద్యుల సూచనలు కచ్చితంగా పాటించాలని సూచించారు, ఆసుపత్రి సిబ్బందిని అభినందిస్తూ, వారు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ :-మహానీయురాలు డొక్కా సీతమ్మ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఆకలి తీరుస్తేనే నిజమైన సేవ అన్న భావనతో ఆమె జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఆమె పేరుమీద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా లక్షలాది మంది పాఠశాల, కళాశాల విద్యార్థులకు పోషకాహారం అందుతుండటం ఆమె సేవలకు నిదర్శనమని, ఆమె స్ఫూర్తితో అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా విజయకుమారి, డొక్కా సీతమ్మ పేరుమీద చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి సెంట్రల్ నియోజకవర్గంలో ప్రతి వారం వేలాది మందికి అన్నదానం నిర్వహించడం అత్యంత గొప్ప సేవ అని ప్రశంసించారు.సుమారు 117 సంవత్సరాల క్రితం తూర్పుగోదావరి జిల్లాలో ఎవరైనా, ఎప్పుడైనా వచ్చిన వారికి అన్నం పెట్టి పంపించే మహానీయురాలు డొక్కా సీతమ్మ అని గుర్తుచేసి, ఆమె సేవలు కేవలం దానం మాత్రమే కాదు, మానవత్వానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో ఎవరికైనా ఆకలి ఉంటే అది మన అందరి బాధ్యతగా భావించి ముందుకు రావాలని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొని పేదల సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు, ముఖ్యంగా యువత ఈ విధమైన సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ విజయ కుమారీ,ప్రెసిడెంట్ సంసాని విజయ లక్ష్మీ, వైస్ ప్రెసిడెంట్ గుబ్బల జ్యోతిశ్వరీ, కోశాధికారి వై ఆభిలాష్,కార్యదర్శి దాసరి ప్రశాంతి, 26వ డివిజన్ ఇంచార్జ్ వల్లభనేని సతీష్, 1వ డివిజన్ అధ్యక్షులు కమ్మినేని సురేష్, తదితరులు పాల్గొన్నారు.


## రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు త్వరలోనే రబీ ధాన్యం కొనుగోళ్లు: ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రెడ్డిగూడెంలో అతిత్వరలోనే రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని మద్దతు ధరలకు కొనుగోలు చేస్తామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు రైతులకు భరోసానిచ్చారు.రెడ్డిగూడెంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బారులో పలువురు రైతులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ను కలిసి ధాన్యం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆయన స్థానిక రైతులతో కలిసి ధాన్యపు రాశులను పరిశీలించారు. వెంటనే ఎన్టీఆర్ జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ సతీష్ తో ఫోన్లో మాట్లాడి ధాన్యం కొనుగోళు వెంటనే చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ రెడ్డిగూడెంలో రబీ ధాన్యాన్ని మూడు రోజుల వ్యవధిలోనే కొనుగోలు చేస్తామన్నారు. ఆర్ఎస్‌కేల పరిధిలో ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించి, మద్దతు ధర గ్రేడ్-ఏ రకం ధాన్యం క్వింటాకు రూ.2,389, సాధారణ రకం రూ.2,369 చెల్లించనున్నట్లు వెల్లడించారు. తేమశాతం, తూకాల్లో తేడాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఒక్క కిలో కూడా తారం తీయవద్దని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో దళారుల వ్యవస్థకు ఆస్కారం లేదన్నారు. ధాన్యం కొనుగోలుకు కావలసిన గన్ని బ్యాగులు ఆర్ ఎస్ కే సిబ్బంది, ధాన్యం రవాణా చేసే వాహనాలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గంలో 17కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ మంజూరు


ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- మైలవరం నియోజకవర్గంలో 17 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదలకు ఆర్థిక సాయం అందజేసినట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు.మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. తాజాగా 20 మందికి రూ.10,39,544లు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో సీఎం సహాయనిధి మంజూరు చేస్తుందన్నారు. అనారోగ్యానికి గురై స్వంత ఖర్చులతో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయం కొంత చేయూతనిస్తుందన్నారు. సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న 7,074 మందికి లబ్ది చేకూరేలా ఇటీవల సీఎం చంద్రబాబు రూ.56.39 కోట్లు విడుదల చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 22 నెలల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మొత్తం 1,43,314 మంది లబ్ధిదారులకు రూ.1,298.33 కోట్లు అందజేశారన్నారు.గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇంత పెద్ద మొత్తంలో సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించలేదన్నారు. కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.పౌర గ్రంథాలయాలు

## పెట్రోల్, డీజిల్ను దారి మళ్లించే బంకులపై కఠిన చర్యలు

-రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ -ఏపీలో 3 పెట్రోల్ బంక్లు సీజ్.



అమరావతి, ఏప్రిల్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బంకుల్లో ఇంధన కొరతపై మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష చేపట్టారు. పెట్రోల్, డీజిల్ను దారి మళ్లించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంకుల్లో స్టాక్ ఉన్నా.. లేదని చెప్పే బంకులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బంకుల్లో రేషన్ పద్ధతిని కొనసాగించాలని ఆదేశించారు. బంకుల మూసివేత తగ్గిందని, కంపెనీల నుంచి సరఫరా పెరిగిందని మంత్రి తెలిపారు. ఆక్వా, వరి రైతులకు ఇంధన కొరత రాకుండా చూడాలని కోరారు.సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.పెట్రోల్ బంకులు ఉద్దేశపూర్వకంగా ఇంధనం ఇవ్వడం లేదని టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని.. వాటిపై తక్షణం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీలోని పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత కొనసాగుతోంది. దీంతో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నారు.. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లాలో నిబంధనలు పాటించని మూడు పెట్రోల్ బంకుల్ని కలెక్టర్ కృతికా శుక్లా సీజ్ చేశారు.నరసరావుపేట శ్రీనిధి ఫిల్లింగ్ స్టేషన్, పిడుగురాళ్లలోని తిరుమల ఫిల్లింగ్ స్టేషన్, చిలకలూరిపేటలోని జనతా ఫిల్లింగ్ స్టేషన్పై చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంధన అమ్మకాలు చేపట్టడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అర్జీల స్వీకరణ



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో నిర్వహించిన జనవాణిలో పలువురు తమ సమస్యల్ని తెలియచేశారు. వారి నుంచి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గం ఇన్ ఛార్జ్ అక్కల రామ్మోహన రావు (గాంధీ) అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కె.సురేష్ బాబు, పార్టీ వీర మహిళ శ్రీమతి సుజాత, లీగల్ సెల్ ప్రతినిధి రాజా పాల్గొన్నారు.

## సి.ఎమ్.ఆర్.ఎఫ్ ద్వారా 9 మంది లబ్ధిదారులకు 5.23 లక్షల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, ఏప్రిల్ 28 (నేటి శుభోదయ):- బి.ఆర్.టి.ఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన 27, 25 డివిజన్లలోని 9 మంది లబ్ధిదారులకు మొత్తం 5,23,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో కార్పొరేట్ వైద్యం సామాన్య ప్రజలకు భారంగా మారిన పరిస్థితులను గుర్తుచేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చికిత్స అందించటం ప్రజలకు పెద్ద ఊరటనిచ్చిందని. సెంట్రల్ నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ తక్షణ పరిష్కారం అందిస్తున్నారని తెలిపారు. గత తొమ్మిది నెలలుగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ విధానంలో సమస్యల పరిష్కారం ఒక వ్యవస్థగా మారి ప్రజలకు నమ్మకం కలిగించిందని పేర్కొన్నారు. వైద్యం, విద్య, ఉపాధి వంటి అంశాలను ప్రాథమిక హక్కులుగా భావిస్తూ, పేద వర్గాలకు ఆరోగ్య సేవలు అందించడంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, అత్యవసర చికిత్స అవసరమైన పేదలకు గూజ ద్వారా ముందుగానే ఆసుపత్రులతో చర్చించి చికిత్స ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటూ, చికిత్స అనంతరం వచ్చిన బిల్లులలో 70% నుంచి 85% వరకు ప్రభుత్వం భరిస్తోందని, దీనివల్ల పేద కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గిందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయడం, అర్హులైన లబ్ధిదారులకు నేరుగా సహాయం అందించడం ద్వారా బొండా ఉమా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని స్థానికులు, ఒకప్పుడు అందని ద్రాక్షలా ఉన్న కార్పొరేట్ వైద్యం, ఇప్పుడు ప్రతి ఇంటికీ చేరేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. గత రెండు సంవత్సరాల కాలంలో సెంట్రల్ నియోజకవర్గంలో సుమారు 3.5 కోట్లకు పైగా వైద్య సహాయం అందించడం ఎమ్మెల్యే ప్రజాసేవా దృక్పథానికి నిదర్శనమని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం లభిస్తున్న నేపథ్యంలో, రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని సమస్యల రహితంగా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో:- సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ 27వ డివిజన్ ఇంచార్జ్ నవనీతం సాంబశివరావు, విజయ్ కృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ దొంగరా ఆజనేయులు, డివిజన్ అధ్యక్షుడు దాసరి జయరాజు, మల్లంపల్లి సురేష్, 25వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల గోపి, డివిజన్ ఇంచార్జ్ సుబ్బారావు, మాచర్ల పావని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డి రఘురామ్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల వద్ద వైఎస్సార్ సీపీ శ్రేణుల నిరసన"

### "పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు"



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 28 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) తాడేపల్లిగూడెంలో హెచ్.పి పెట్రోల్ బంకు వద్ద నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల నిరసన చేపట్టారు. తొలుత వైఎస్సార్ సీపీ కార్యాలయం నుండి పెట్రోల్ బంక్ వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ వెళ్లారు. పెట్రోల్, డీజిల్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వానికి ముందు చూపులేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అసలు వ్యవసాయం వద్దన్న ఈ చంద్రబాబు వ్యవసాయ రైతులు ఇబ్బందులు పడుతుంటే చోద్యం చూస్తున్నారని మండి పడ్డారు. రైతులు ఇబ్బందులలో ఉంటే వ్యవసాయ శాఖామంత్రి ఫారెన్ టూర్ కి వెళ్లారని ఎద్దేవాచేశారు. వ్యవసాయానికి అవసరమైన డీజిల్ అందుబాటులో ఉంచేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. పంట కోతకు వచ్చిన సమయంలో ట్రాక్టర్ లకు, వరి కోత యంత్రాలకు,వ్యవసాయ పరికరాలకు డీజిల్ అత్యంత అవసరమని, భారతదేశంలో ఎక్కడా లేని డీజిల్ కొరత ఒక్క మన రాష్ట్రంలో మాత్రమే ఎందుకుందని ప్రశ్నించారు. వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు డీజిల్, పెట్రోల్ అందుబాటులోకి తీసుకురాకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రతీ పెట్రోల్ బంకు లను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెలనాటి సత్తిబాబు తానేటి అజయ్, బూడి దుర్గాప్రసాద్, రెడ్డి సూరిబాబు, గోపిశెట్టి దొరబాబు, చిట్టూరి బాపన్న, దేవరశెట్టి రాంబాబు, వట్టికూటి బుజ్జి పెద్ద ఎత్తున వైఎస్సార్ అభిమానులు,నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చినఅవుటపల్లి డాక్టర్ సి.శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్ కళాశాలలో ఘనంగా 'ప్రిన్సిపల్స్ మరియు చీఫ్ నర్సింగ్ ఆఫీసర్స్' రాష్ట్ర స్థాయి సమావేశం

### -ముఖ్య అతిథిగా హాజరైన గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

### సమాజ ఆరోగ్య సంరక్షణలో నర్సుల సేవలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం, ఏప్రిల్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ )ఆరోగ్య సంరక్షణలో నర్సుల పాత్ర కీలకమని, ఆరోగ్య వ్యవస్థకు నర్సులు వెన్నెముకలాంటివారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం సమీపంలోని చినఅవుటపల్లిలో డాక్టర్ సి.శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 'ప్రిన్సిపల్స్ అండ్ చీఫ్ నర్సింగ్ ఆఫీసర్స్' రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ నర్సెస్ & మిడ్వైవ్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిని బలోపేతం చేసేందుకు సమూల మార్పులు అవసరమన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న రూ. 20 వేల కనీస వేతనం సరిపోదని, దాన్ని పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా ఏకరీతి కనీస వేతన విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 'స్టాఫ్ నర్స్' హోదాను 'నర్సింగ్ ఆఫీసర్'గా మార్చడం, రాష్ట్రంలో నర్సింగ్ కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయడం వంటి అంశాలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలో సొంత భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా విదేశీ నిపుణులతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అనీ కుమార్ అధ్యక్షత వహించగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. సుశీల గౌరవ అతిథిగా పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జి. రఘునందన్, ౧చీూ× జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ బజ్జి వల్లి, సెక్రటరీ జనరల్ ఎవిలిన్ పి. కన్నన్, రాష్ట్ర అధ్యక్షురాలు డి. ఉషా పన్నగవేణి, సెక్రటరీ కె.వి. శ్రీదేవి తదితరులు హాజరయ్యారు.

## "మురుగుదొడ్లు, డ్రైనేజీ సమస్యలపై కమిషనర్‌కు చేపల వ్యాపారుల వినతి"



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 28 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)తాడేపల్లిగూడెం స్థానిక చేపల మార్కెట్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎం. యేసుబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చేపల వ్యాపారులు కమిషనర్‌కు తమ సమస్యలను విన్నవించుకున్నారు. మార్కెట్‌లో ఉన్న మురుగుదొడ్లు సరిగా లేకపోవడంతో మహిళా వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోందని, దోమల బెడద పెరిగిందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై స్పందించిన కమిషనర్ మరుగుదొడ్ల మరమ్మతులు, నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టి మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. మార్కెట్‌లో వ్యాపారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అలాగే వ్యాపారులు, వినియోగదారులు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, పర్యావరణ హితమైన సంచులు మాత్రమే వాడాలని సూచించారు. ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మార్కెట్ సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన కమిషనర్ భోజనం నాణ్యతపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని, పరిశుభ్రత పాటించాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు భారీ షాక్ ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం

అమరావతి, ఏప్రిల్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏపీలో పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చేందుకు సిద్ధమయింది. ఇక నుంచి ఉద్దేశపూర్వకంగా పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరత సృష్టించే పెట్రోల్ బంక్ నిర్వాహకులకు భారీ జరిమానా విధించేందుకు సిద్ధమవుతుంది. పద్ధతి మార్చుకోకపోతే పెట్రోల్ బంక్ ను సీజ్ చేసేందుకు వెనకాడబోమని ప్రభుత్వం వార్నింగ్ ఇస్తుంది. యుద్ధం బూచిగా చూపిస్తూ పెట్రోల్, డీజిల్ కొరతను పెట్రోల్ బంకుల నిర్వహకులు సృష్టిస్తున్నారు. పెట్రోల్ , డీజిల్ ను బ్లాక్ మార్కెట్లో విక్రయించుకొని సొమ్ము చేసుకునేందుకు నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిశాయి. దీంతో ధరలు కూడా పెరుగుతాయని వార్తలు షికారు చేయడంతో పెట్రోల్ బంకుల యాజమాన్యాలు లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. వీటన్నిటికీ ఏపీ ప్రభుత్వం చెక్ పెట్టేందుకు కఠిన చర్యలకు సిద్ధమవుతుంది.

## "మేడే కార్మిక దీక్ష దినాన్ని జయప్రదం చేయాలని కోరుతూ"





పెంటపాడు ఏప్రిల్ 28 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::పెంటపాడు సిఐటియు మండలం కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ దూలం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరవరపు రంగారావు,సిఐటియు మండల కమిటీ సభ్యులు చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ 1886లో బ్రిటిష్ గవర్నమెంట్ కాలంలోనే కార్మికులు అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలతో చేసి సాధించుకున్న హక్కులను రాయితీలను ఇప్పుడున్న పాలకవర్గాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సమూలంగా మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు ఏ విధమైన భద్రత లేదని బ్రిటిష్ గవర్నమెంట్ కాలంలో ఏ రకంగా అయితే కార్మికులు కట్టుబానిసలుగా పని చేశారో అదే పరిస్థితి రాబోయే రోజుల్లో రానున్నదని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా మేడేను కార్మికులు దీక్ష దినంగా పాటించి ఉన్న హక్కులను రాయితీలను సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంకురు నాగేశ్వరరావు, ఆర్. అనురాధ, ముళ్ళ సీత, అల్లేపల్లి రామకృష్ణ, పెనగంటి దుర్గారావు, వీరభత్తుల దానయ్య, ఏ.ఆదిలక్ష్మి, పెంటపాడు సిఐటియు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఉదయం 9:00 గంటలకి మే డే జెండా ఆవిష్కరణ ర్యాలీ సభ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పెంటపాడు మండలంలో ఉన్న మొత్తం కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విజయవాడ ఎన్. టి. ఆర్.ఆరోగ్య యూనివర్సిటీ లో కాపీయింగ్

### -ఇద్దరు ఇన్విజిలెటర్లపై చర్యలు

విజయవాడ, ఏప్రిల్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) విజయవాడ లోని ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీలో కాపీయింగ్ తుది పరీక్షల్లో చీటీలు, సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచీల సాయంతో మాల్ ప్రాక్టీస్ చేస్తూ 20 మంది వైద్య విద్యార్థులు కెమెరాకు చిక్కారు. సెల్‌ఫోన్ వాడుతూ దొరికిన ఇద్దరు ఇన్విజిలేటర్లపై వీసీ డాక్టర్ చంద్రశేఖర్ చర్యలు తీసుకున్నారు. ఇద్దరు ఇన్విజిలేటర్లను మూడేళ్లపాటు పరీక్షల విధులకు దూరంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

## మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

### మైనర్ తల్లిదండ్రులకు తగు సూచనలు చేసిన చింతూరు ఏ ఎస్పీ బొడ్డు హేమంత్..



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో మంగళవారం చింతూరు ఏ ఎస్పీ బొడ్డు హేమంత్ అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన ఈ సదస్సు లో ఏ ఎస్పీ మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రత పై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవల మైనర్ డ్రైవింగ్ లో దొరికిన పిల్లలకు వారి తల్లిదండ్రులు కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ మాట్లాడుతూ మైనర్ బాలలకు, బాలికలకు డ్రైవింగ్ కోసం వాహనాలు ఇవ్వకూడదని అలాగే మైనర్ డ్రైవింగ్ వాహనాలు ఇస్తే ఇచిన తల్లిదండ్రులు కూడా బాధ్యులు అవుతారని లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్ట విరుద్ధం అని తెలిపారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణించకూడదని అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడుపరాదు అని అలాగే మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపరాదు అని తెలిపారు. రోడ్డు భద్రత పై తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో చింతూరు సి ఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంధనం ఉంది... ఇబ్బంది లేదు



పులిచెర్ల, ఏప్రిల్ 28,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలో పెట్రోల్, డీజిల్ కొరత ఎక్కడా లేదని తహసీల్దార్ జయసింహ స్పష్టం చేశారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా కృతిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం కల్లూరు లో పెట్రోల్ బంకులను తహసీల్దార్ జయసింహ, స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లుతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంధన నిల్వలు, విక్రయ రికార్డులను పరిశీలించి, సరఫరా సక్రమంగా కొనసాగుతుందా అన్న అంశంపై వివరాలు సేకరించారు. ఈ తనిఖీలలో వీఆర్వో అజయ్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంధన సరఫరా కొనసాగించాలని బంక్ నిర్వాహకులకు సూచించారు.

## మంగళంపేటలో 'నో స్టాక్' మాటే లేదు... ఇంధనం సమృద్ధిగా





పులిచెర్ల, ఏప్రిల్ 28,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మంగళంపేటలో పెట్రోల్, డీజిల్ అందుబాటులో సమృద్ధిగా ఉందని స్థానిక బంక్ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం మంగళంపేటలోని శ్రీ వెంకటేశ్వర గంగమ్మ ఫిల్లింగ్ స్టేషన్‌లో సుమారు 17 వేల లీటర్ల డీజిల్, 15 వేల లీటర్ల పెట్రోల్ నిల్వలో ఉన్నట్లు యజమానులు పూర్ణిమ, రాయల్ మోహన్ వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా ఇంధనాన్ని నిరంతరం సరఫరా చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఇంధన కొరతతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, మంగళంపేటలో మాత్రం 'నో స్టాక్' పరిస్థితి లేకుండా సరఫరా కొనసాగుతుండటం ప్రత్యేకంగా నిలిచింది. ఈ నేపథ్యంలో స్థానికులు బంక్ యజమానుల సేవలను ప్రశంసిస్తున్నారు.

## రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై స్పష్టత ప్రజలు ఆందోళన చెందవద్దు

### -మచిలీపట్నం ఎంపీ బాలశౌరి.





మచిలీపట్నం, ఏప్రిల్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పార్లమెంట్ సభ్యులు మరియు పెట్రోలియం మరియు సహజ వాయువుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మెంబర్ వల్లభనేని బాలశౌరి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల పెట్రోల్, డీజిల్ సరఫరాకు సంబంధించి ఏర్పడిన తాత్కాలిక ఇబ్బందుల నేపథ్యంలో ప్రజలకు భరోసా కలిపిస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఇండియన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్ అరవిందర్ సింగ్ షాని, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్ సంజయ్ ఖన్నా మరియు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ వికాస్ తతిదరులతో ఇప్పటికే తాను నేరుగా మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి చరించడం జరిగింది అని, సరఫరా వ్యవస్థను వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నందున మంగళ, బుధవారల్లో పెట్రోల్ మరియు డీజిల్ సరఫరా గణనీయంగా పెరిగే అవకాశం ఉంది గనుక ప్రజలు ఎవరు ఆందోళ చెందవద్దు అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ అధికారులతో మాట్లాడిన అనంతరం పరిస్థితి ఇప్పటికే సుమారు 90 శాతం పరిష్కారమైందని సమాచారం అందింది అని పేర్కొన్నారు. రేపటికి పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చి, రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఇప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా బ్బందులు కలగకుండా సాధారణ సరఫరా పునరుద్ధరించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. యుద్ధ పరిణామాల అనంతరం పెట్రోలియం మరియు డీజిల్ కు సంబంధించిన ప్రయివేట్ మరియు మైనింగ్ ఆపరేటర్లు కమర్షియల్ అవుట్ లెట్ల నుండి కాకుండా రిటైల్ అవుట్ లెట్ లనుండి ఆయిల్ ను పొందడంతో ఈ సమస్య తలెత్తినది అని అన్నారు. ప్రభుత్వం ఈ సమస్యను నివారించడానికి వాహనాలకు నిర్దిష్ట పరిమితిని ఏర్పాటు చేసి ఈరోజు సరఫరా చేయడంతో పరిస్థితి అదుపులోనికి వచ్చిందని అన్నారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందకుండా, అపోహలకు లోనుకాకుండా సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరియు సంబంధిత సంస్థలు నిరంతరం సమన్వయంతో పనిచేస్తున్నాయి. త్వరలోనే పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుంటుంది అని ఎంపీ బాలశౌరి వెల్లడించారు.

# నేడు ముక్త్యాల రాజా గారి వర్ధంతి




విజయవాడ,ఏప్రిల్ 28(నేటి శుభోదయ):నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం వేల ఎకరాలు భూమి దానం,ఆరోజుల్లోనే లక్షలాది రూపాయలు ప్రాజెక్టు కోసం సహాయం చేసి,ప్రాజెక్టు నిర్మాణానికి కీలకపాత్ర వహించిన రాజా వారికి ఘన నివాళులు.పల్నాడు ప్రజలందరు రాజా గారికి ఋణపడి ఉంటాము.మిమ్మల్ని శాశ్వతంగా హృదయంలో దేవునిగా కొలుస్తాము.నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంకు మూలం ఏ మహానుభావుడో తెలుసుకోవాలని ఉందా అయితే ఒక్క నిమిషం ఈ ఆర్టికల్ చదవండి.ఈ క్రింది ఫోటోలోని పుణ్యమూర్తిని రోజు స్మరించుకోండి,వారి చిత్రపటానికి రోజూ నమస్కరించండి,కొంచెం కష్టపడి అయినా ఓపికగా వారి చరిత్ర చదవండి.ఎందుకంటే ఆయన మహానుభావుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా నల్లగొండ,గుంటూరు,ఖమ్మం,కృష్ణా జిల్లాలలో మనం సుభిక్షంగా పాడి పంటలతో ఉన్నామంటే వారే కారణం,వంశ పరం పర్యంగా వచ్చిన రాజరికంతో తృప్తి చెందలేదు.ప్రజలకు పది కాలాలు ఉపయోగపడాలన్న సదుద్దేశంతో,తన సొంత ఖర్చులతో వూరు వూరు తిరిగి రైతులను చైతన్యం చేసి కృష్ణా ఫార్మర్స్ సొసైటీ ని స్థాపించి నాగార్జున సాగర్ వద్ద( నంది కొండ వద్ద) ఆనకట్ట కడితే బహుళార్ధసాధకంకా ఉపయోగపడి ఆనీటితో పంటలు పండించుకుని కరువులు దూరం చేసుకుని ఆర్ధికంగా అభివృద్ధి అయి తెలుగునేల అన్నపూర్ణగా,భారత దేశ ధాన్యగారంగా మారుతుందని తలంచి,ఆనకట్టలు ఆధునిక దేవాలయాలని భావించి బ్రిటీష్ ప్రభుత్వానికి నివేదించి నాగార్జున సాగర్ నిర్మాణంపై పాలకుల దృష్టి పడేలా చేశారు.ఈలోగా దేశానికి స్వాతంత్ర్యం రావడంతో,కేంద్ర ప్రభుత్వం వద్దకు రైతులను పెద్ద సంఖ్యలో తీసుకెళ్లి గాంధీజీకి నాటి ప్రధాని జవాహర్లాల్ నెహ్రూ, పటేల్ దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ పరిశీలనకై ఒక ఖోస్లా కమిటీని నియమించింది.ఆనాడు కీకరణ్యంగా ఉన్న ప్రాజెక్ట్ ప్రదేశానికి తన సొంత ఖర్చులతో విజయవాడ నుండి దారి నిర్మించి వారికి ఆప్రదేశాన్ని,అక్కడి కృష్ణమ్మ జల సిరిని చూపి ఆ కమిటీని ఒప్పించి ప్రధాని జవాహర్లాల్ నెహ్రూతో 1955లో నాగార్జునసాగర్ నిర్మాణానికి పునాది రాయి వేయించి పూర్తి అయ్యే వరకు పర్యవేక్షించి దేశం లోని ఓ పెద్ద బహుళార్ధక ప్రాజెక్ట్ ను నిర్మింప జేసిన మహానుభావుడు.వారి దాన గుణానికి,ప్రాజెక్టు కోసం చేసిన కృషికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పక్కనే వారి విగ్రహం ఏర్పాటు చేసి శాశ్వత యశోకీర్తి పొందిన వారిని నేటికీ గౌరవించుకుంటున్నాము.ఈ నాలుగు జిల్లాలో ప్రజలు ఈరోజు అన్నం తింటున్నారంటే ఆమహాను భావుని చలవే,ఆ మహాను భావుడే శ్రీ శ్రీ రాజా వాసిరెడ్డి గోపాలక్రిష్ణ మహేశ్వర ప్రసాద్, జగ్గయ్యపేట వద్ద గల ముక్త్యాల సంస్థనాధీశుడు,మనందరి దేవుడు మనం తినే ప్రతి మెతుకులో వీరిని స్మరించుకోవాలి,వీరి గాధ పిల్లలకు చెప్పండి,మిత్రులతో పంచుకోండి.1972లో స్వర్గస్థులైన శ్రీ శ్రీ రాజవాసిరెడ్డి గోపాలక్రిష్ణ మహేశ్వర ప్రసాద్ కు ఇవే మన నివాళులు జోహార్ రాజా గారూ..జోహార్.

# రాష్ట్రంలో బలహీన వర్గాల ఆర్ధిక ప్రయోజనాలు కాపాడే దిశగా కూటమి ప్రభుత్వ కృషి చేస్తోంది

-రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్



గన్నవరం, ఏప్రిల్ 28 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రంలో బలహీన వర్గాల ఆర్థిక ప్రయోజనాలు కాపాడేలా, పెట్టుబడులు తీసుకురావడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కొరకు విశేష కృషి చేస్తున్నామని,విజన్ 2047 సాకార దిశగా తెదేపా శ్రేణులు కృషి చేయాలని వీక్ బూత్ పరిశీలకుడు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ సూచించారు.మంగళవారం కేంద్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ సూచన మేరకు బాపులపాడు మండలం ఎన్నికల బూత్ కానుమోలు, వేలూరు గ్రామాలలో పర్యటించిన అనంతరం మాట్లాడారు.తెలుగుదేశం మూల సిద్ధాంతం సంబంధించి కరపత్రాలు పంపిణి చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు ఆలోచన సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు నినాదాన్ని సార్ధకత చేసే దిశగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిదు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దెయల రాజేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, డిసీ చైర్మన్ , క్లస్టర్ ఇంచార్జీ కొమ్మారెడ్డి రాజేష్, పి. ఎ. సి. ఎస్. అధ్యక్షులు దన్నే దుర్గారావు, రైతు అధ్యక్షులు చింతల అప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దన్నే మల్లిక అర్జున్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు రాజులపాటి నాగేశ్వరరావు తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

# చింతూరులో జర్నలిస్తుల కొవ్వొత్తుల ర్యాలీ



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:చిత్తూరు జిల్లా వీ.కోట జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ చింతూరులో జర్నలిస్టులు మంగళవారం సాయంత్ర కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టును హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి రూ.కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరవృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, మృతి చెందిన జర్నలిస్టు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. చింతూరు ఏఎస్పీ హేమంత్, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ లకు వినతి పత్రాలు అందజేశారు.ఈ ర్యాలీలో ఏపీ డబ్ల్యూ జేఎఫ్ డివిజన్ అధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, కార్యదర్శి సత్య, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు ఏబీఎన్ సత్యనారాయణ, కార్యదర్శి ఇంతియాజ్, ఎస్కే షాజహాన్ ఎస్కేయం జానీ, చింతూరు, కూనవరం, విఆర్. పురం,ఎటపాక మండలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

– శ్రీగంధం మాఫియా పై వార్తలు రాసినందుకే హత్య

నిజాలు రాస్తే హత్యలు చేయడం దారుణం



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" అమరావతి, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: చిత్తూరు జిల్లా, వీ కోట ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జయరాజ్, ఐజేయూ సెక్రటరీ జనరల్ డి సోమసుందర్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఏచూరి శివ, ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు, సామ్నా రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు మీడియా తో మాట్లాడారు. చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు రాశారన్నారు. అయితే ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని హత్య చేశారన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. అందుకే ఈ హత్య పై లోతుగా దర్యాప్తు చేయాలని, హత్య చేసిన వారిని, హత్య వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ కోసం భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి హత్య కు నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చారు. జర్నలిస్టులంతా ఆందోళనలో పాల్గొని ఈ హత్యను ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.

# జర్నలిస్టుపై దారుణ దాడి, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి


– జర్నలిస్ట్ బి.నంద



అనంతపురం, నేటి శుభోదయ ::: సమాజంలో నాల్గవ స్థంభంగా పిలవబడే జర్నలిస్టులను అత్యంత కిరాతకంగా దుండగులు హత్య చేయడాన్ని జర్నలిస్ట్ బండి నంద తీవ్రంగా ఖండించారు.చిత్తూరు జిల్లా వి. కోట ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డిని దుండగులు మంగళవారం నడి రోడ్డుపై హత్య చేయడం అత్యంత దుర్మార్గమైన ,పిరికపందల చర్యగా అభివర్ణించారు. నిత్యం ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎంతో ధైర్యంగా నిర్భయంగా అక్రమాలను సమాజ వెలుగులోకి తీసుకొచ్చిన ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు ను హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. నడి బజార్లో పాత్రికేయుడిపై దాడి చేసి హత్యకు పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని వారు కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని జర్నలిస్ట్ నంద కోరారు.

# బత్తాయి, నిమ్మ రైతులకు బంగారు అవకాశం

– కాయ పెరుగుదల యాజమాన్యంతో అధిక లాభాలు సాధించండి : డాక్టర్ ఆర్ఎస్ఎస్ – "మార్కెట్లో మంచి ధరలు, సమయానికి సరైన నిర్వహణతో దిగుబడి, నాణ్యత రెండూ పెంపు"



అనంతపురం, నేటి శుభోదయ ::: ప్రస్తుతం మార్కెట్లో బత్తాయి, నిమ్మ పండ్లకు ఆశాజనకమైన ధరలు లభిస్తున్నాయి. ఈ బంగారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ నిపుణులు రైతులకు సూచిస్తున్నారు. పంటను సరైన దశలో విక్రయించడం ద్వారా పెట్టుబడులు తిరిగి పొందడంతో పాటు అధిక లాభాలు పొందే అవకాశం ఉంది.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం కారణంగా పండ్ల మొక్కలు ఒత్తిడికి లోనవుతాయి. ఈ పరిస్థితుల్లో కాయ పెరుగుదల యాజమాన్యం చేపట్టడం అత్యంత కీలకం. ముఖ్యంగా డ్రిప్ ఫెర్టిగేషన్ విధానాన్ని అనుసరించడం ద్వారా పంట నాణ్యతను మెరుగుపరచవచ్చు.డ్రిప్ ఫెర్టిగేషన్ షెడ్యూల్ లకు సంబంధించిన వివరాలను డా. ఆర్ఎస్ఎస్ వివరించారు. మొదటి రోజు 13-0-45 (పోటాషియం నైట్రేట్)ను ఎకరాకు 1--2 కిలోలు 200 లీటర్ల నీటిలో కలిపి డ్రిప్ ద్వారా ఇవ్వాలి. దీని వలన మొక్కలపై వేడి ఒత్తిడి తగ్గి, కాయల్లో రసం శాతం పెరిగి బరువు పెరుగుతుంది.నాలుగో రోజు 0-52-34 (మోనో పొటాషియం ఫాస్పేట్)ను అదే మోతాదులో అందించాలి. ఇది కాయలో చక్కెర శాతం పెంచి రుచిని మెరుగుపరుస్తుంది.ఎనిమిదో రోజు 0-0-50 (పోటాషియం సల్ఫేట్)ను ఉపయోగించడం ద్వారా కాయలు త్వరగా పక్వానికి చేరి మంచి సైజు, బరువు పొందుతాయి.పన్నెండో రోజు ఏ ఎం ఎస్ (పోటాషియం సియోనేట్)ను ఎకరాకు 2 కిలోలు ఇవ్వడం వల్ల కాయ సైజు, రసం శాతం, దిగుబడి గణనీయంగా పెరుగుతుంది. ఈ షెడ్యూల్‌ను క్రమం తప్పకుండా పాటిస్తే కాయ పెరుగుదల





వేగంగా జరిగి, పండ్ల నాణ్యత మెరుగుపడుతుంది. తద్వారా మార్కెట్లో ఉన్న మంచి ధరలను రైతులు పూర్తిగా అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది.అదనంగా, తోటల్లో తగినంత నీటి నిర్వహణ, మల్చింగ్, కీటక వ్యాధుల నివారణ చర్యలు కూడా పాటిస్తే మరింత లాభదాయక ఫలితాలు సాధ్యమవుతాయి. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి లక్ష్యంగా రైతులు సాంకేతిక పద్ధతులను అనుసరించాలని నిపుణులు సూచిస్తున్నారు.ప్రస్తుత అనుకూల ధరల పరిస్థితిలో సమయానికి సరైన యాజమాన్యం చేపట్టిన రైతులే అధిక లాభాలను సాధించగలరు. కాబట్టి బత్తాయి, నిమ్మ సాగుదారులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పంటను మార్కెట్‌కు సిద్ధం చేయడం అత్యవసరం అని డా. ఆర్ఎస్ఎస్స్వతంత్ర శాస్త్రవేత్తచైర్మన్, డా. ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ వారు తెలిపారు.

# విపత్తు సమయంలో నష్ట నివారణ పై అవగాహన కార్యక్రమం



ఏలూరు, నేటి శుభోదయ ::: రసాయనిక పరిశ్రమలలో విపత్తు సమయంలో నష్ట నివారణకు సంబంధిత శాఖల అధికారులు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఈనెల 30వ తేదీన చింతలపూడిలో ఐఓసిఎల్ పైప్ లైన్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహణకు సంబంధించి టేబుల్ టాప్ ఎక్సరసైజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రసాయనిక పరిశ్రమలలో విపత్తులు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతోపాటు విపత్తు సమయంలో నష్టాలను నివారించడంతోపాటు ప్రాణ నష్టాలు నివారించడానికి తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీన ప్రతీ జిల్లాలోనూ రసాయనిక పరిశ్రమలలో విపత్తు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించవలసిందిగా ఆదేశించిందన్నారు. ఈ మాక్ డ్రిల్ లో సంబంధిత శాఖల అధికారులు తీసుకోవలసిన చర్యలపై తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈనెల 30వ తేదీన చింతలపూడిలోని ఐఓసిఎల్ పైప్ లైన్ వద్ద నిర్వహించే మాక్ డ్రిల్ లో సంబంధిత అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొని, ఆ కార్యక్రమంలో తెలియజేసిన సూచనలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు చేయవలసిన విధులను కలెక్టర్ తెలియజేసారు.జిల్లా ఫైర్ ఆఫీసర్ రత్నబాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ కృష్ణమూర్తి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, డిఎంహెచ్ఓ డా.శోభ, పశుసంవర్ధక శాఖ డిడి డా. గోవిందరాజులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలు హక్కులు పరిరక్షణలో సమాజం అంతా భాగస్వామ్యం అయినప్పుడే మంచి ఫలితాలు వస్తాయి

– బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి, నూరుశాతం బడిలో చేరికలు ఉండాలి



ఏలూరు, కైకలూరు, నేటి శుభోదయ ::: కైకలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ సెంటర్లను మంగళవారం కైకలూరు సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీలు, తదుపరి కొల్లేటికోట వద్ద ఉన్న ఫిషరీస్ కమ్యూనిటీ చేపలు చెరువుల వద్ద నివసించే కుటుంబంలోని పిల్లలు యొక్క స్థితిగతులను ఏపీ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు వి.గాంధీబాబు పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఏపీ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు వి.గాంధీబాబు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలు, లబ్ధిదారులు అభిప్రాయాలు, సూచనలు తీసుకోవటం జరిగిందని తెలిపారు. సంక్షేమ పథకాలు మరింత అంకిత భావంతో అందించాలని, ఎక్కడ కూడా ఒక చిన్న పిర్యాదు వచ్చినా శాఖా పరమైన చర్యలు తప్పవు అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రము ద్వారా అందిస్తున్న అన్ని అత్యవసర వైద్య సేవలు, నవజాత శిశు సంరక్షణ యూనిట్ ద్వారా బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు అందించే సేవలు, ఓపి ద్వారా వస్తున్న రోగులు సంఖ్య అన్నింటి వివరాలు తెలుసుకున్నామని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో ద్వారా అందిస్తున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవాలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది, పేషెంట్ల పట్ల స్నేహభావంతో ఉన్నట్లయితే హాస్పిటల్ కి వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని అన్నారు.పందిరిపల్లగూడెం సందర్శించి అక్కడ మత్స్యకారులు, వడ్డెర సంఘాలు కుటుంబాల లోని 18 సంలు లోపు వయసు కలిగిన బాలల వివరాలు సేకరించి అందరూ బడులలోకి వెళ్తూ చదువు పూర్తి చేసుకుని మంచిగా స్థిరపడే విధంగా ప్రోత్సహించేలా చర్యలు చేపట్టామని అన్నారు. జీవనోపాధి కోసం వలస వెళ్తున్న కుటుంబాలులోని పిల్లలను సంరక్షించడానికి ప్రభుత్వం ద్వారా నిర్వహించ బడుతున్న హాస్టల్స్ అందుబాటులో ఉన్నాయని, వాటిలో చేర్పించి వారి చదువు కొనసాగించేలా చూడాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. చదువు మాన్పించి వలస కార్మికులుగా తయారు చేయకూడదని సంఘ పెద్దలకు తెలియజేయడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించి పిల్లలందరినీ చదివించు కుంటామని ఈ సందర్భంగా తెలియజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ సాధికారత అధికారి శ్రీమతి పి.శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి సి.హెచ్. సూర్యచక్రవేణి, డిసిహెచ్ఎస్ డా.బి.పాల్ సతీష్ కుమార్, మండల వివిధ శాఖలు అధికారులు, వైద్యాధికారులు, ఐసిడియస్ సిడిపివో లు, సూపర్వైజర్లు, టీచర్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# "అన్నదానం మహాదానం"- డొక్కా సీతమ్మకు సాటిలేరు



ఒంగోలు, నేటి శుభోదయ ::: బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యములో డొక్కా సీతమ్మ వర్ధంతి వేడుకలు బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డొక్కా సీతమ్మ చిత్ర పటమునకు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ రోజు అన్నదానం పరమోత్తమ సేవగా భావించి జీవితాంతం ప్రజలకు సేవ చేసిన మహనీయురాలు డొక్కా సీతమ్మ అని శ్లాఘించారు. డొక్కా సీతమ్మ అనగానే మనకు గుర్తుకు వచ్చేది వారు చేసిన అపారమైన సేవలు, ముఖ్యంగా ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం. "అన్నదానం మహాదానం" అనే మాటను తన జీవితంతో నిరూపించిన గొప్ప మహిళ మూర్తి అని తెలిపారు. ఎవరు వచ్చినా, ఏ సమయంలో వచ్చినా, వారికి ప్రేమతో ఆహారం అందించడమే ఆమె జీవిత ధ్యేయంగా భావించారు. ఆమె సేవలు కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా, సమాజానికి ఒక ఆదర్శంగా నిలిచాయి. ఆమె జీవితం మనకు సేవా భావం, దయ, మానవత్వం వంటి విలువలను నేర్పుతుంది.ఈ రోజు ఆమె వర్ధంతి సందర్భంగా, మనమందరం ఆమె చూపిన మార్గాన్ని అనుసరించాలని సంకల్పించాలి. మనకు సాధ్యమైనంత వరకు అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా, ఆమెకు నిజమైన నివాళి అర్పించగలమని అన్నారు. బీజేపీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షురాలు హెచ్. ఆశా రావు మాట్లాడుతూ ఆమె సేవలు కేవలం దాతృత్వం మాత్రమే కాదు, మానవత్వానికి ప్రతీక. ఈ రోజుల్లో కూడా ఆమె చేసిన సేవలు మనకు ప్రేరణగా నిలుస్తున్నాయి. సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా ఆమె ఆశయాలను కొనసాగించడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు బి. మాధవి, కే .రాధ, ఐ. సాయి చరిత, కే. లక్ష్మి, ప్రియా రాధిక,జి .సుజాత, కుమారి, కృష్ణవేణి, సుజన కుమారి పాల్గొన్నారు.

# సదుం మండలంలో పెట్రోల్ నిల్వలు పరిశీలన



సదుం , ఏప్రిల్ 28,(నేటి శుభోదయ) :అన్నమయ్య జిల్లా, సదుం మండలంలో పెట్రోల్ సరఫరా పరిస్థితిని తహశీల్దారు ప్రమీల మంగళవారం పరిశీలించారు. మండలంలోని పెట్రోల్ బంకులను ఆమె తనిఖీ చేసి నిల్వల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐఓసీ పెట్రోల్ బంకులో మరో రెండు రోజులకు సరిపడా పెట్రోల్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం మాత్రమే పెట్రోల్ అమ్మకాలు నిర్వహించాలని బంకు యజమానులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పెట్రోల్ పంపిణీని పర్యవేక్షించేందుకు వీఆర్వోలను నియమించినట్లు ఆమె పేర్కొన్నారు.

# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సర్పంచ్ వినోద్ రాథోడ్

ముఖ్య అతిథిగా.. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ... లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది అన్నారు.. కాట్రావత్ అచ్చాలి ఎన్టీఆర్ తండా ఈ యొక్క కార్యక్రమంలో.. ముఖ్య అతిథిగా.. మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎమ్మార్వో, స్థానిక మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, తోపాటు మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అని పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ విలేకరులకు తెలియజేశారు

# గంగారం గ్రామంలో మహిళలకు అవగాహన సదస్సు

= లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పంపిణీ = సర్పంచ్ దేవేందర్ నాయక్

ముఖ్య అతిథిగా.. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి

( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో.. సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలోని తెలంగాణ ప్రభుత్వం మహిళ అవగాహన కార్యక్రమం ఉదయం టీనేజ్ ఎంప్లొస్మెంట్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు అనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో.. సర్పంచ్ దేవేందర్ నాయక్ చేతులు మీదుగా లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెట్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా... మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎమ్మార్వో అప్పలనాయుడు, పాల్గొన్నారు గంగారం గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తో పాటు ఉపసర్పంచ్ మహేందర్ వార్డు మెంబర్ మోహన్ నాయక్ ఎం రవి ఎం దేవా వీఆర్వో శ్రీనివాస్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# కేసిఆర్ మాఎంపీలను విమర్శించడం నీకు తగదు

-ఎంపీ కావ్య

హనుమకొండ(నేటి శుభోదయం ప్రతినిధి) : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ ఎంపీలను అవమానించడం నీకు తగదని వరంగల్ ఎంపీ కడియం కావ్య మంగళవారం హనుమకొండలో మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలను అవమానించడంపై ఆమె మండిపడ్డారు. తెలంగాణ విభజన అంశంపై ఎంపి తేజస్వి సూర్య చేసిన వాక్యాలను పార్లమెంట్ వేదికగా ఖండించి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసినట్లు ఆమె గుర్తు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్లో ముక్తకంఠంతో ఖండించారని ఆమె పేర్కొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్షమాపణ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కెసిఆర్ లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆమె తీవ్రంగా విమర్శించారు.

# పాపిరెడ్డిగూడ అవాజీమియా పడకల్ లో రూ.82 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

తాండ్ర వీరేందర్ రెడ్డి కోరిక నెరవేర్చినందుకు కృతజ్ఞతలు

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట్ మాజీ జడ్పీటిసి

కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని అవాజీమియా పడకల్ గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి ఇది ఒక కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ రోడ్డు నిర్మాణం కీ.శే. తాండ్ర వీరేందర్ రెడ్డి చిరకాల కోరిక కాగా, అది నెరవేరడం పట్ల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్రవిడ నమూనా వల్లే తమిళనాడు రెండంకెల వృద్ధి సాధించింది



చెన్నై : బిజెపి పాలిత రాష్ట్రాల కంటే తమిళనాడు రెండంకెల వృద్ధిని సాధించింది. 2025-26 సంవత్సరం తమిళనాడు వృద్ధి రేటు 10.83 శాతం, 2024-25 సంవత్సరంలో 11.19 శాతం వృద్ధి రేటు నమోదైంది. ఈ సమాచారాన్ని ఓ ఆంగ్ల పత్రిక లెక్కలతో సహా వార్తను ప్రచురించింది. ఈ వార్త క్లిప్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా తమినాడు చేపట్టిన ద్రవిడ నమూనా వల్లే రెండంకెల వృద్ధి సాధ్యమైందని ఆయన ప్రశంసించారు. ప్రజా మద్దతు వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. కాగా, 'ద్రావిడ నమూనా విలక్షణమైనది. అది ఇప్పుడు గణాంకాలతో నిరూపితమైంది. వృద్ధి సాధించాలని మేము మూడేళ్లలో పునాది వేశాము. వరుసగా రెండు సంవత్సరాలు రెండంకెల వృద్ధిని సాధించాము. ఈ పురోగతికి తమిళనాడు ప్రజలే కారణం. మీ కృషికి, మాపై ఉంచిన నమ్మకానికి మా ధన్యవాదాలు' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఇది కేవలం ప్రారంభమే. మీ మద్దతుతో ఈ పురోగతి మరింత వేగవంతమవుతుంది. మేము భారతదేశంలో పోటీ పడటం లేదు. తమిళనాడు దక్షిణాసియాకు నాయకత్వం వహిస్తుంది అని ఆయన పోస్టులో తెలిపారు. తమిళనాడు పరిశ్రమల శాఖా మంత్రి టిఆర్‌బి రాజా పనితీరు, పరిశ్రమలకు ప్రాధాన్యతనిచ్చే విధానాలు, ఎం.కె. స్టాలిన్ నేతృత్వంలోని స్థిరమైన పాలన వల్లే రెండంకెల వృద్ధి సాధ్యమైందని అన్నారు. స్టాలిన్ ఈసందర్భంగా రాజా పనితీరును ప్రశంసించారు. ప్రపంచ వాణిజ్య ప్రతికూలతలు ఉన్నప్పటికీ తమిళనాడు అభివృద్ధి నమూనా స్థిరమైన ఫలితాలను అందిస్తోందని స్టాలిన్ నొక్కి చెప్పారు. ద్రావిడ నమూనా నినాదాల మీద కాకుండా ఫలితాల మీద దృష్టి పెడుతుందని అన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు రెండంకెల వృద్ధి సాధించామన్నది ప్రచారం కాదు. ఇవి వాస్తవ సంఖ్యలు అని స్టాలిన్ పోస్టులో పేర్కొన్నారు. ఈ వృద్ధికి సంబంధించి తమిళనాడు పరిశ్రమల శాఖా మంత్రి టిఆర్‌బి రాజా 025-26 సంవత్సరం తమిళనాడు వృద్ధి రేటు 10.83 శాతం, 2024-25 సంవత్సరంలో 11.19 శాతం వృద్ధి రేటు నమోదైందదని, ఇది సగటు వృద్ధి రేటు 7.4 కంటే ఎక్కువ అని ఎక్స్‌లో పోస్టు చేశారు.


## చైనా, రష్యా నేతలతో రాజ్‌నాథ్‌సింగ్ చర్చలు



బిష్కెక్ (కిర్గిజికిస్తాన్) : ఏప్రిల్ 28న కిర్గిజిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేవం జరుగుతుంది. ఈ సమావేశానికి భారత రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చైనా ప్రతినిధి, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి కమాండర్‌గా పనిచేసిన డాంగ్ జున్ తో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ పర్యటన సందర్భంగా, రాజ్‌నాథ్ సింగ్ రష్యా రక్షణ మంత్రి ఆండ్రీ బెలోసోవ్‌తోనూ సంభాషించారు. ఈ ఉన్నత స్థాయి దౌత్యపరమైన చర్చలు ప్రారంభం కావడానికి ముందు, రాజ్‌నాథ్ సింగ్ విక్టరీ స్క్వేర్ వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అమరవీరులకు నివాళు లర్పించారు. కాగా, తాజాగా జరుగుతున్న ఎస్‌సిఓ సమావేశంలో సభ్య దేశాల రక్షణ మంత్రులు అంతర్జాతీయ శాంతి, ఉగ్రవాద నిరోధక చర్యలు, కూటమిలో రక్షణ సహకారాన్ని పెంపొందించడం వంటి కీలక అంశాలపై చర్చించనున్నారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఏడాది శిఖరాగ్ర సమావేశం జరుగుతున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## 'అమరావతి నుండి హైదరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ రాబోతుంది

### - కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



విశాఖ : ' అమరావతి నుండి హైదరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ రాబోతుంది - అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మంగళవారం విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఎఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ .... " పిఎం మోడి, సిఎం చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నా. యువనేత లోకేశ్ ఎనర్జీ నాయకత్వం అద్భుతం. సమస్యలకు పరిష్కారం చూపడంలో యువనేతలకు ఆయన ఆదర్శం. ఎఐ డేటా హబ్ ప్రాజెక్టు నిర్మాణంపై లోకేశ్‌కు చక్కటి స్పష్టత ఉంది. తయారీ రంగంలోనూ నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. గూగుల్ వంటి పెద్ద సంస్థలు విశాఖకు రావడం శుభపరిణామం. కేంద్రం నుంచి సహకారం అందించడంలో వెనకడుగు లేదు. మారుతున్న కాలంలో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకంగా మారింది. ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా ఇప్పుడు భారత్‌ను ప్రపంచం గుర్తిస్తోంది. ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో ఇప్పుడు భారత్‌ది కీలకపాత్ర. సెమీ కండక్టర్ల తయారీ ప్రపంచంలో కీలకపాత్ర పోషిస్తోంది. డాలర్ విలువైన చిప్ దొరకకపోతే మిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తి ఆగిపోతుంది. డబులింజిన్ సర్కారులో ఏపీకి రైల్వే నిధులు భారీగా పెరిగాయి. గతంలో ఉమ్మడి ఏపీలో కేవలం రూ.800 కోట్ల రైల్వే నిధులు వచ్చేవి. ఇప్పుడు ఒక్క ఎపి కే రూ.10 వేల కోట్లకు పైగా నిధులు వస్తున్నాయి. ప్రస్తుతం రూ.లక్షల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు ఎపి కి ఉన్నాయి. రైల్వే నెట్‌వర్క్‌లో ఎపి లో వందశాతం ఎలక్ట్రిఫికేషన్ పూర్తయింది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుంది. 1,759 కిలోమీటర్ల రైల్వేట్రాక్ ఇప్పటికే పూర్తయింది. 3,300 కిలోమీటర్ల రైల్వేట్రాక్ నిర్మాణం జరుగుతోంది. అమరావతి నుంచి హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ రాబోతోంది. కేవలం 70 నిమిషాల్లో అమరావతి నుంచి హైదరాబాద్‌కు వెళ్లొచ్చు." అని అశ్వనీ వైష్ణవ్ ప్రసంగించారు.

## రేవంత్.. వారితో ఫోన్లు హ్యాక్ చేయిస్తున్నావా?: హరీష్



హైదరాబాద్: తెలంగాణలో ప్రశ్నించే గొంతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు మాజీ మంత్రి హరీష్ రావు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూర్ఖత్వం హిట్లర్‌ను మించిపోయిందని ఎద్దేవా చేశారు. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్లను హ్యాక్ చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారు. ప్రశ్నించే గొంతులపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతుంది. ఓ కేసులో అనుముల హనుమంత రెడ్డి అనే వ్యక్తిని ఎందుకు అరెస్ట్ చేయలేదు అని అడిగితే కేసు పెడతారా?. రేవంత్ రెడ్డి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. కేసులతో గొంతు నొక్కలేవు. కొంత మంది ఐపీఎస్‌లు మా ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు. ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరాలను హ్యాక్ చేస్తున్నారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తెచ్చి మాపై నిఘా పెడుతున్నారు. అలాంటి అధికారులు జాగ్రత్త. మీరు రిటైర్డ్ అయిన మిమ్మల్ని వదలం. రేవంత్ సగం కాలం పూర్తయ్యింది. ఇంకా మిగిలి ఉన్న సగ కాలం అయిన మంచిగా పని చేయాలి. రైతుల సమస్యలను రాష్ట్రంలో పట్టించుకునే నాధుడే లేడు. ఆనాడు తాలు తీస్తే తోలు తీస్తా అన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎటు పోయాడు?. యాసంగి పంటకు బోనస్ ఇస్తారా లేదా రేవంత్ సమాధానం చెప్పాలి. రైతుల కష్టాలు ఈ ప్రభుత్వానికి పట్టవా?. జూబ్లీహిల్స్ ప్యాలెస్ ఏసీలో కూర్చుంటే సమస్యలు ఎలా తెలుస్తాయి?. రేవంత్ మళ్ళీ గెలిచేది లేదు. ఉన్నన్ని రోజులు అయిన మంచిగా పని చేయాలి' అని వ్యాఖ్యలు చేశారు.

# కాసుల కోసమే కృత్రిమ కొరత?

- గ్రేటర్ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో వాహన చోదకులతో కిక్కిరిసిన ఓ పెట్రోల్ బంకు
- బెంగాల్ రెండోదశ పోలింగ్ తర్వాత భారీగా పెట్రో చార్జీలు పెంచుతారని ప్రచారం
- అందుకే బంకులకు చమురు సంస్థలు సరఫరా తగ్గించినట్లు ఆరోపణలు
- ధరలు పెరిగాక అమ్మకానికి డీలర్లు సైతం పెట్రోల్, డీజిల్ నిల్వ చేస్తున్న వైనం
- ఫలితంగా హైదరాబాద్ సహా వివిధ జిల్లాల్లో వాహనదారులకు తప్పని పెట్రో కష్టాలు
- కొరత లేదంటున్న రాష్ట్ర ప్రభుత్వం.. చమురు సంస్థలే ఇవ్వట్లేదంటున్న డీలర్లు



హైదరాబాద్: రాష్ట్రంలో మళ్లీ ఇంధన కొరత ఆందోళనకు గురిచేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు, వ్యవసాయ అవసరాల కోసం రైతులు పెట్రోల్, డీజిల్ కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. హైదరాబాద్ సహా ప్రధాన పట్టణాలు, జిల్లాల్లోని పలు పెట్రోల్ బంకుల ముందు కార్లు, టూవీలర్ల క్యూలు కిలోమీటర్ల మేర కనిపిస్తున్నాయి. తెరిచిన పెట్రోల్ బంకుల వద్ద వాహనాలను క్రమబద?ధకరించేందుకు ట్రాఫిక్ పోలీసులు శ్రమిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్ లిబర్టీ వద్ద గల ఓ పెట్రోల్ బంక్ వద్ద ఏకంగా ఎస్సై స్థాయి అధికారితోపాటు ట్రాఫిక్ పోలీసులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ కనిపించారు. మరోవైపు పౌర సరఫరాల శాఖ పెట్రోల్, డీజిల్ కొరత లేదని చెబుతుండగా మరి బంకుల్లో 'నో స్టాక్'బోర్డులు ఎందుకు దర్శనమిస్తున్నాయని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. డీలర్ల సంఘం మాత్రం చమురు కంపెనీల వల్లే పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడిందని ఆరోపిస్తుంది.

### నష్టాలు తగ్గించుకొనే వ్యూహం?

అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగ్గా దేశంలో మాత్రం ఐదు రాష్ట్రాల ఎన్నికల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పెట్రో చార్జీల పెంపు జోలికి వెళ్లలేదు. దీంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), హిందుస్తాన్ పెట్రోలియం (హెచ్‌పీ), భారత్ పెట్రోలియం (బీపీ) తీవ్ర నష్టాలు చవిచూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో రెండోదశ పోలింగ్ ప్రక్రియ ఈ నెల 29న సాయంత్రం ముగుస్తుండటంతో ఆ వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచే అవకాశం ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సంకేతాలు ముందే అందడంతో చమురు సంస్థలు ఇప్పటి నుంచే నష్టాలను నివారించుకొనే ప్రయత్నం చేస్తున్నాయని.. అందులో భాగంగానే సరఫరాను తగ్గించి 'కృత్రిమ కొరత'సృష్టిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డీలర్లు పెట్టిన ఇండెంట్ ప్రకారం కాకుండా కావాలనే తగ్గించి పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు ఏపీలో కొద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్‌కు తీవ్ర కొరత నెలకొనడంతో రాష్ట్రంలోని వాహనదారులు ముందుజాగ్రత్తగా తమ వాహనాలను ట్యాంక్ ఫుల్ చేయించుకోవడానికి బంకుల ముందు క్యూకట్టడం వల్ల కూడా ఇంధనం ముందే నిండుకుంది. దీంతో చాలా చోట్ల బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి.


### డీలర్ల గోల్‌మాల్‌తో పెరిగిన కొరత..

రెండ్రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయనే ఉద్దేశంతో కొందరు డీలర్లు ఇంధన కొరత పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బంకుల్లో స్టాక్ ఉన్నప్పటికీ ధరలు పెరిగాక విక్రయించి మరింతగా సొమ్ము చేసుకోవాలనే దురుద్దేశంతో కొందరు డీలర్లు కావాలనే పెట్రోల్, డీజిల్‌ను నిల్వ చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్‌లో ఆదివారం వరకు లేని ఇంధన కొరత సోమవారం ఒక్కసారే కనిపించడం వెనుక డీలర్ల 'ముందు చూపు'కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు తాము డబ్బు చెల్లించినప్పటికీ చమురు సంస్థల నుంచి ఇంధనం రావట్లేదని డీలర్ల సంఘం నేత అమరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కంపెనీల సరఫరా గొలుసులో లోపాల వల్ల తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.

### ఇంధన కొరత లేదు: పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలోని తప్పుడు వార్తలు, వదంతులను నమ్మొద్దని.. ఇంధన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని వివరించారు. పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర నేతృత్వంలో అధికారులు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం 4 గంటల వరకు రాష్ట్రంలో 74.43 లక్షల లీటర్ల పెట్రోల్, 1.10 కోట్ల లీటర్ల డీజిల్ సరఫరా అయిందన్నారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా బాధ్యతగా వ్యవహరించాలని.. అవసరానికి మించి ఇంధనం కొని నిల్వ చేయొద్దని సూచించారు. బంకుల సిబ్బంది, పోలీసులకు సహకరించి రద్దీని నివారించాలని కోరారు. కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు లేదా భయాందోళనలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిర్యాదులు, సమస్యల కోసం 1967 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలన్నారు.

# ఉబుసుపోని పనులు



ఉబుసుపోని మనుషులు రకరకాల పనులు చేస్తారు. ఉబుసుపోని పనులకు అర్థం, పరమార్థం ఉండవు. ఉబుసుపోని మనుషులు నలుగురూ ఒకే చోటుకు చేరితే పోసుకోలు కబుర్లతో కాలక్షేపం చేస్తారు. కుదిరితే చతుర్ముఖ పారాయణాన్ని ప్రారంభిస్తారు. ఒంటరిగా ఉన్నప్పుడు ఉబుసుపోని మనుషులు-- అభిరుచి మేరకు పుస్తక పఠనంలోనో, కళాసాధనలోనో నిమగ్నమవుతారు. అంతటి అభిరుచులేవీ లేకుంటే, ఊరకే పడక్కుర్చీలో కూర్చునో, మంచంమీద వాలిపోయో పగటికలలు కంటారు. ఉబుసుపోని మనుషులకు పొరపాటున అదృష్టం బాగుండని అర్భక శ్రోతలెవరైనా దొరికితే, ఆవకాయ నుంచి అంతర్జాతీయ వ్యవహారాల వరకు అనర్గళంగా ప్రసంగించి, మేధాప్రదర్శన చేస్తారు. ఉబుసుపోని మనుషులు ఇది చేస్తారు, అది చేయరని నియమాలేమీ లేవు. ఉబుసుపోని సందర్భాల్లో మనుషులు తమ బుద్ధికి తోచిన పనులు చేస్తారు. ఉబుసుపోనితనం, దానివల్ల కలిగే విసుగు మనిషిని కుదురుగా ఉండనివ్వవు. రోజులు రొడ్డగొట్టుడుగా మారిపోయినప్పుడు; దినచర్యలో మార్పు లేనప్పుడు; జీవితంలో ఉత్తేజం లోపించినప్పుడు; బతుకు బొత్తిగా నిరర్థకంగా మారిపోయిందని అనిపించినప్పుడు-- మనిషికి ఉబుసుపోనితనం ఏర్పడుతుంది. దానివల్ల విసుగు పుడుతుంది. విరామ సమయాలను అర్థవంతంగా గడపలేని దుఃస్థితి తటస్థిస్తుంది. విశ్రాంతి మనశ్శాంతిని ఇవ్వలేని పరిస్థితి వాటిల్లుతుంది. ఉబుసుపోనితనం గురించి తత్త్వవేత్తలు, మనస్తత్త్వవేత్తలు, సాహితీవేత్తలు అనేక నిర్వచనాలను ఇచ్చారు. కొందరు ఉబుసుపోనితనంలోని సానుకూలతలను చూశారు. ఇంకొందరు ఉబుసుపోనితనాన్ని బూచిలా చూశారు. ఆధునిక మానసికశాస్త్ర పరిశోధకులు ఉబుసుపోనితనం మీద ఇప్పటికీ పరిశోధనలు సాగిస్తున్నారు. 'ఉబుసుపోనితనం నైతికవాదులకు ఒక గడ్డు సమస్య. నిజానికి లోకంలో జరిగే సగానికి సగం పాపాలు ఉబుసుపోనితనం పట్ల భయం వల్ల జరిగేవే' అన్నాడు ఇంగ్లిష్ తత్త్వవేత్త బెర్ట్రాండ్ రసల్. 'ఉబుసుపోనితనం: కోరికల కోసం కోరిక' అన్నాడు సుప్రసిద్ధ రష్యన్ రచయిత లియో టాల్‌స్టాయ్. 'ఉబుసుపోనితనం-- అనుభవం గుడ్డు పెట్టే కలల పక్షి' అన్నాడు జర్మన్ తత్త్వవేత్త వాల్టర్ బెంజమిన్. 'ఉబుసుపోనితనం మీద కాస్తంత దృష్టి పెడితే, అది నమ్మశక్యం కానంత ఆసక్తికరంగా ఉంటుంది' అన్నాడు అమెరికన్ వైద్య నిపుణుడు జాన్ కాబత్‌జిన్. బహుశా, ఈ మేధావులంతా తమ తమ జీవితాల్లోని ఉబుసుపోనితనంతోనే ఇన్నిన్ని పరిశోధనలు సాగించి ఉంటారు. ఉబుసుపోని స్థితిలో ఖాళీగా ఉన్న మనిషి బుర్రను 'దయ్యాల కార్ఖానా'తో పోల్చాడు ఇంగ్లిష్ రచయిత జాన్ బున్యన్. ఉబుసుపోని ఖాళీ సమయాన్ని పనికిమాలిన సమయంగా చాలామంది పరిగణిస్తారు. కానీ, ఉబుసుపోనితనానికి కూడా ప్రయోజనాలు ఉన్నాయని చెబుతుంది ఆధునిక మనస్తత్త్వ శాస్త్రం. ఉబుసుపోని స్థితిలోనే మనిషిలోని సృజనాత్మకత రెక్కలు తొడుక్కుంటుందని ఇంగ్లండ్‌లోని సెంట్రల్ లాంకషీర్ వర్సిటీకి చెందిన మనస్తత్త్వ శాస్త్రవేత్తలు శాండీ మాన్, రెబెక్కా కాడ్‌మన్ కనుగొన్నారు. ఉబుసుపోని స్థితిలోనే ప్రఖ్యాత శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతం సహా పలు అద్భుత ఆవిష్కరణలు చేశాడని చెబుతారు. 'మనిషిలోని జిజ్ఞాసకు, సృజనశీలతకు ఉబుసుపోనితనమే ఉత్ప్రేరకం' అని 'యాపిల్' వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ చెబుతుండేవాడు. ఉబుసుపోనితనం గురించి డేనిష్ తత్త్వవేత్త సోరెన్ కీర్కగార్డ్ దాదాపు రెండు శతాబ్దాల కిందటే 'ద పవర్ ఆఫ్ నథింగ్‌నెస్'లో చర్చించాడు. ఇందులో ఆయన 'ఉబుసుపోనితనం అన్ని దుర్మార్గాలకూ మూలం' అని అభిప్రాయపడ్డాడు. ఉబుసుపోనితనంతో చాలామంది అర్థంలేని పనులు చేస్తుంటారు. అక్కడక్కడా కొందరు అనర్థకరమైన పనులు కూడా చేస్తుంటారు. ఇటీవల థాయ్‌లాండ్‌లో మాటినా అనే ఇరవై రెండేళ్ల ఉబుసుపోని కుర్రాడు ఏమీ తోచక అడవికి నిప్పుపెట్టి, కార్చిచ్చును రగిల్చాడు. ఉబుసుపోనితనం మనిషితో ఎంతటి పనైనా చేయిస్తుంది. అంతమాత్రాన ఉబుసుపోనితనం అనర్థాలకు హేతువు అని నిర్ధారణకు రావడం మాత్రం నిర్హేతుకమే అవుతుంది. ఉబుసుపోనితనమే లేకుంటే, ఐన్‌స్టీన్ వంటి శాస్త్రవేత్తల ఆవిష్కరణలు ఉండేవేనా?!

# ఏపీలో 'పెట్రో' కటకట!



స్వోత్కర్షలకూ, చేదు వాస్తవాలకూ మధ్య తేడా ఎంత ఉంటుందో తెలియజెప్పే వైనమిది. 'మా రాష్ట్రానికి రండి... పెట్టుబడులు పెట్టండి. మా సంస్కరణలు ఎలా పనిచేస్తున్నాయో స్వయంగా మీరే తెలుసుకోండి' అంటూ శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముంబై నగరంలో జరిగిన ఒక అవార్డుల ఉత్సవంలో గప్పాలు కొట్టుకున్న క్షణానికే రాష్ట్రం మొత్తం ఇంధన కొరతతో అల్లాడిపోయింది. అన్ని జిల్లాల్లోనూ బంకులముందు ఆ రోజు ఉదయానికే 'నో స్టాక్' బోర్డులు ప్రత్యక్షమై జనం దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పెట్రోల్, డీజిల్ దొరక్క వేలాది ట్రావెల్ బస్సులు, లారీలు, ఇతర వాహనాలు రోడ్లపై నిలిచాయి. అనేకచోట్ల ట్రాఫిక్ స్తంభించిందని సమాచారం. వందలాదిమంది పిల్లలు, వృద్ధులు ఎటూపోలేక మండుటెండల్లో మలమలమాడారు. ఇప్పటికీ మారిందేమీ లేదు. ఇంత జరిగినా ఇదేమిటని ఆరా తీసే నాథుడు కరువయ్యాడు. కొందరు మంత్రులు పాలనలో పాఠాలు నేర్చుకొస్తామని దేశాలు పట్టిపోయారు. ముఖ్యమంత్రి అగమేఘాలపై మరో రాష్ట్రానికి వెళ్లారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పక్క రాష్ట్రంలో అస్వస్థత నుంచి కోలుకుంటున్నారు. పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యక్తిగత విషాదంలో ఉన్నారు. మామూలు సమయాల్లో సర్వజ్ఞ సింగభూపాలుడి మాదిరి సకల శాఖల్లోనూ పెత్తనం చేసే 'రెడ్‌బుక్' మంత్రి లోకేశ్ మాత్రం ఆచూకీ లేకుండాపోయారు! రాష్ట్రంలో సంస్కరణల సంగతలావుంచి, పాలన ఎంత ముదనష్టంగా మారిందో చెప్పడానికి ఇంతకు మించిన సాక్ష్యం అవసరమా! సామాజిక మాధ్యమాలు తిరగేస్తే, చానెళ్లు వీక్షిస్తే ఈ అరాచకాన్ని అరక్షణంలో 'స్వయంగా' తెలుసుకునే సౌలభ్యం ఉండగా... ఎంత తెలివితక్కువవారైనా అందుకోసం పెట్టుబడి పేరుతో కోట్లాది రూపాయలు వదుల్చుకునే సాహసం చేస్తారా? అధికారంలోకి రావడానికి ముందే రాష్ట్రవ్యాప్తంగా అరాచకానికి తెరలేపి, ఇప్పటికీ దాన్ని వదలకుండా కొనసాగిస్తున్న ఘనులకు ఇంధన కొరతపై కనీస జ్ఞానం కరువైందంటే దిగ్భ్రాంతికరం. ఆదివారం క్యాంపు కార్యాలయం నుంచి సీఎం అధికారులతో చర్చించారనీ, మూడు రోజుల ముందే సమస్య వచ్చిపడుతోందని తెలిసినా పట్టించుకోలేదేమని ప్రశ్నించారనీ మీడియాలో కథనాలు ప్రత్యక్షమయ్యాయి. మారుమూల ప్రాంతాల్లో సైతం ఏం జరుగుతున్నదో స్వయంగా తెలుసుకుంటున్నానని చెప్పుకునే సీఎంకు ఇలా ప్రశ్నించటానికి సిగ్గుండాలి. వారు విఫలమయ్యారు సరే... కానీ తనలోని 'హైటెక్ నిపుణుడు' ఏమైనట్టు? పోనీ ఈ సమీక్ష తర్వాతైనా పరిస్థితి మారిందా? లేదే! సమస్య మూలాలపై సీఎం మొదలుకొని ఎవరికీ సరైన అవగాహన లేదని వారి మాటలు చూస్తే అర్థమవుతుంది. మూడు రోజుల కిందటే సమస్య ఉందని బాబు అంటే... రాష్ట్రంలో కావలసినంత స్టాక్ ఉందని మంత్రి నాదెండ్ల చెబుతున్నారు! కేవలం వదంతులవల్ల జనం ఒక్కసారిగా రావటంతో 'సరఫరా లోపం' ఏర్పడిందని కొట్టిపారేస్తున్నారు. ఎవర్ని నమ్మాలి? వీరి అయోమయం కారణంగా సాధారణ జనం మాత్రమే కాదు... రైతులు సైతం అగచాట్లు పడుతున్నారు. వ్యవసాయం, రవాణా, ఆక్వా రంగాలు కూడా డీజిల్ లభించక గుడ్లు తేలేస్తున్నాయి. కోల్డ్ స్టోరేజిలు సరేసరి. ఉత్పత్తులు నాశనమై, రైతులు నష్టపోతే ఈ పాలకులలకు వారిని ఆదుకునేపాటి ఉదారతైనా ఉండదు. నిజానికి ఏపీ మెరుగైన స్థితిలో ఉండాలి. కర్ణాటకలోని పాదూరు, మంగళూర్‌లతో పాటు విశాఖలో కూడా వ్యూహాత్మక చమురు నిల్వలుంటాయి. విశాఖకు 13 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉంది. అంతర్జాతీయంగా సమస్యలొచ్చినా ఈ నిల్వలవల్ల పదిరోజులపాటు దేశం నిశ్చింతగా ఉండొచ్చంటారు. ఇక విశాఖ చమురు శుద్ధి కర్మాగారానికి రోజుకు 3 లక్షల బ్యారెళ్ల సామర్థ్యం ఉంది. అంటే ఏడాదికి కోటీ 50 లక్షల మెట్రిక్ టన్నులు. పైగా మాది 'డబుల్ ఇంజన్ సర్కార'ని చెప్పుకుంటారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు వీరి దయాదాక్షిణ్యాలపైనే సాగుతోంది. మరి ఏ రాష్ట్రంలోనూ లేని కొరత ఏపీకే ఎందుకొచ్చినట్టు? పాలన మరిచి అరాచకాన్నే నమ్ముకుంటే, స్వోత్కర్షలకూ, స్తోత్రపాఠాలకూ అలవాటుపడితే జరిగేది ఇదే. ఈ బాపతు పాలకుల్ని ఏం చేయాలో, ఎక్కడ కూర్చోబెట్టాలో జనం గ్రహిస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది.

నేటి శుభోదయ

బుధవారం - 29 - ఏప్రిల్ - 2026

# టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు మన శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..!



ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. కోవిడ్ అనంతరం హార్ట్ ఎటాక్‌ల బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఇలా ఎందుకు జరుగుతోంది అన్న విషయంపై ఇప్పటికీ చాలా వరకు స్పష్టత లేదు, కానీ గుండె జబ్బుల మరణాలు అందరినీ కలవర పెడుతున్నాయి. చాలా మందికి గుండె జబ్బులు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే గుండె జబ్బులతోపాటు ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ కూడా వస్తోంది. ఏటా ప్రపంచ వ్యాప్తంగా టైప్ 2 డయాబెటిస్ బాధితుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. అందుకనే భారత్‌ను ప్రస్తుతం డయాబెటిస్‌కు ప్రపంచ రాజధానిగా చెబుతున్నారు. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి.

## డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు..

టైప్ 2 డయాబెటిస్ ప్రస్తుతం చాలా మందికి వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అస్తవ్యస్తమైన జీవనశైలిని ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. సరైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండకపోవడం, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోకపోవడం, రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, ఆలస్యంగా నిద్రించడం, నిద్ర సరిగ్గా పోకపోవడం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. అయితే టైప్ 2 డయాబెటిస్ వచ్చిన తరువాత బాధ పడడం కన్నా రాక ముందే దాన్ని నివారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రీ డయాబెటిస్ దశలో ఉన్నప్పుడే మన శరీరం మనకు పలు లక్షణాలను సంకేతాలను తెలియజేస్తుంది. టైప్ 2 డయాబెటిస్ రావడానికి ముందే మనకు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గమనించడం ద్వారా ముందుగానే జాగ్రత్త పడితే టైప్ 2 డయాబెటిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## లక్షణాలు..

టైప్ 2 డయాబెటిస్ వచ్చే ముందు బరువు సడెన్‌గా తగ్గుతారు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. లేదా ఎంత కాలం ఉన్నా అవి అసలు మానవు. తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. చిన్న పని చేసినా సులభంగా అలసిపోతారు. విపరీతమైన దాహం ఉంటుంది. తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి పూట మూత్ర విసర్జనకు నిద్రకు ఆటంకం కలుగుతుంది. అలాగే అతిగా ఆకలి ఉంటుంది. చర్మం దురదలు పెట్టి దద్దుర్లు వస్తాయి. మూడ్ మారుతుంది. డిప్రెషన్ బారిన పడతారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇలా ఆయా లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే డాక్టర్‌ను కలిసి షుగర్ టెస్టులు చేయించుకోవాలి. షుగర్ పెరిగినట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో టైప్ 2 డయాబెటిస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు.

## ఈ జాగ్రత్తలను పాటించాలి..

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. దీంతో వ్యాధి త్వరగా తగ్గే అవకాశాలు ఉంటాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. సాధారణంగా ఏ డయాబెటిస్ ఉన్నవారికి అయినా సరే ఉదయం భోజనం చేయకముందు షుగర్ లెవల్స్ 80 నుంచి 110 మధ్య ఉండాలి. అదే ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత అయితే షుగర్ లెవల్స్ 110 నుంచి 150 మధ్య ఉండాలి. అంతకు మించితే దాన్ని డయాబెటిస్ అంటారు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు రోజూ వ్యాయామం చేయాలి. కనీసం 30 నిమిషాల పాటు అయినా సరే తేలికపాటి వాకింగ్ చేస్తుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. అలాగే తాజా పండ్లు, కూరగాయలను అధికంగా తినాలి. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తెల్లని పదార్థాలను తినడం తగ్గించాలి. రాత్రి పూట త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించాలి. ఇలా ఆయా జాగ్రత్తలను పాటిస్తుంటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# భారత్‌లో ఏఐ జాబ్స్ బూమ్: 59.5% పెరిగిన నియామకాలు

భారతదేశంలో ఏఐ ఇంజనీరింగ్ ఉద్యోగ నియామకాలు వైఓవై ం59.5% వృద్ధిని సాధించాయి. యూఎస్, యూకే, ఫ్రాన్స్, జర్మనీలతో సహా అధ్యయనం చేసిన మార్కెట్లలోకెల్లా ఇది అత్యధికం. ప్రముఖ మెట్రో నగరాలుగా బెంగళూరు ,హైదరాబాద్ నియామకాల వేగాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, ఈ వృద్ధి క్రమంగా వాటిని దాటి విజయవాడ వంటి వర్ధమాన నగరాలకు కూడా విస్తరిస్తోంది. భారతదేశంలో ఎస్ఎంబిల నడుమ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ నైపుణ్యాలలో ఏఐ ఏజెంట్లు, ఏఐ ప్రొడక్టివిటీ, అజూర్ ఏఐ స్టూడియో ఉన్నాయి. ఇవి ఆచరణాత్మక, అమలు-కేంద్రీకృత సామర్థ్యాలకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తున్నాయి. ఇండియా, ఏప్రిల్ 25, 2026: లింక్డ్ఇన్ యొక్క నూతన ఏఐ లేబర్ మార్కెట్ రిపోర్ట్ 2026 ప్రకారం, భారతదేశంలో ఏఐ ప్రతిభ నియామకాలు ఇయర్ ఆన్ ఇయర్ (వైఓవై) 59.5% పెరిగాయి. ప్రపంచ ఏఐ కేంద్రంగా బెంగళూరు అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, ఏఐ ప్రతిభ నియామకాల వేగంలో మార్పును ఈ నివేదిక వెల్లడిస్తుంది. హైదరాబాద్ (ం51%) మరియు విజయవాడ (ం45.5%) వంటి నగరాల్లో ఏఐ ఇంజనీరింగ్ నియామకాలలో బలమైన వృద్ధి కనిపిస్తోంది. ఇది టైర్-2 మరియు టైర్-3 మార్కెట్లలో అవకాశాలు విస్తృతంగా వ్యాపిస్తున్నాయని సూచిస్తోంది. వివిధ పరిశ్రమలు, కంపెనీలలో ఏఐ వినియోగం పెరగడం, ఏఐ నిపుణుల కోసం డిమాండ్‌ను వేగవంతం చేస్తోంది. అన్ని స్థాయిల సంస్థలలోనూ ఏఐని వేగంగా స్వీకరించడం వల్ల ఏఐ ఇంజనీరింగ్ నియామకాలలో వృద్ధి చోటుచేసుకుంటోంది. మౌలిక సదుపాయాలు, పాలనా విధానాలు మరియు భారీ స్థాయి నిర్వహణ కోసం పెట్టుబడులు పెడుతూ, ఏఐ నిపుణులలో అత్యధిక వాటాను నియమించుకుంటూ భారీ సంస్థలు తమ అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నాయి. అదే సమయంలో, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలు వేగంగా పుంజుకుంటున్నాయి; ఇవి ప్రాథమిక స్థాయి ప్రయోగాత్మకత మరియు సంస్థాగత స్థాయి స్వీకరణ మధ్య వారధిగా నిలుస్తున్నాయి. ఏఐ వినియోగం విస్తరిస్తున్న కొద్దీ, వివిధ పరిశ్రమల అంతటా ఏఐ నిపుణుల లభ్యత కూడా పెరుగుతోంది. తయారీ రంగంలో, భారతదేశంలో ఏఐ ఇంజనీరింగ్ నిపుణుల సంఖ్య నాలుగు రెట్లు వృద్ధి చెందింది, ఇది 2025 నాటికి 2.0 శాతానికి చేరుకుంటుందని అంచనా. లింక్డ్ఇన్ ఇండియా ఇంజనీరింగ్ హెడ్ మలై లక్ష్మణన్ మాట్లాడుతూ "వాస్తవ ప్రపంచ వినియోగానికి నేరుగా ముడిపడి ఉన్న ఏఐ ఏజెంట్లు మరియు ఉత్పాదకత సాధనాల వంటి అనువర్తిత ఏఐ నైపుణ్యాలలో మేము బలమైన వృద్ధిని చూస్తున్నాము. ఇంజనీర్లకు, ఆచరణాత్మకమైన, ప్రత్యక్ష నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టడానికి మరియు ఏఐని రోజువారీ పనివిధానాలలో ఏకీకృతం చేయడానికి ఇది ఒక స్పష్టమైన సంకేతం. అన్ని పరిమాణాల పరిశ్రమలు, సంస్థలలో దీని స్వీకరణ వేగవంతం అవుతున్నందున, ప్రయోగాల దశ నుండి ఆచరణ దశకు మారగలిగే వారే ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఉత్తమ స్థితిలో ఉంటారు" అని అన్నారు.




అప్లైడ్ ఏఐ నైపుణ్యాల వైపు మళ్లడం అన్ని రంగాలలోనూ నియామకాలను పునర్నిర్మిస్తోంది

ఏఐ ఏజెంట్లు, ఏఐ ప్రొడక్టివిటీ, అజూర్ ఏఐ స్టూడియో, ఇంటిలిజెంట్ ఏజెంట్స్ ,ఆటోమేటెడ్ ఫీచర్ ఇంజనీరింగ్ వంటి నైపుణ్యాలకు ఎస్ఎంబి రంగంలో డిమాండ్ బలంగా వుంది . ఇది నిపుణులు తమ కెరీర్‌లను భవిష్యత్తుకు సిద్ధం చేసుకోవడానికి తప్పనిసరిగా పెట్టుబడి పెట్టాల్సిన సామర్థ్యాలను సూచిస్తుంది. తయారీ వంటి పరిశ్రమలలో, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడానికి ఏఐ ఏజెంట్లు మరియు ఏఐ ప్రాంప్టింగ్ కీలక నైపుణ్యాలుగా ఉద్భవిస్తున్నాయి. లింక్డ్ఇన్ ఇండియా ఇంజనీరింగ్ హెడ్, మలై లక్ష్మణన్, పెరుగుతున్న ఏఐ అవకాశాలను ఇంజనీర్లు అందిపుచ్చుకోవడంలో సహాయపడే చిట్కాలను పంచుకున్నారు:

డిమాండ్‌లో ఉన్న ఏఐ సామర్థ్యాలను పెంపొందించుకోండి: మీ పరిశ్రమలోని యజమానులు ఎక్కువగా కోరుకుంటున్న ఏఐ సాధనాలు, డేటా, మరియు అనువర్తిత సమస్య-పరిష్కారం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టండి. మీ ఏఐ -ఆధారిత ఉద్యోగ అన్వేషణలో లక్ష్యంగా ఉండండి: మీ నైపుణ్యాలు ఉద్యోగ అవసరాలకు దగ్గరగా సరిపోయే విధులకు ప్రాధాన్యత ఇవ్వండి మరియు మీరు ఆ ఉద్యోగానికి సరిపోతారో లేదో ముందుగానే అంచనా వేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగించండి. లింక్డ్ఇన్ జాబ్ మ్యాచ్ వంటి ఫీచర్లు, మీ ప్రొఫైల్ ఒక ఉద్యోగానికి ఎంతవరకు సరిపోతుందో చూపిస్తాయి. దీనివల్ల మీరు విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉన్న అవకాశాలపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది.

వాస్తవ ప్రపంచ అప్లికేషన్ ను ప్రదర్శించండి: సమస్యలను పరిష్కరించడానికి , ఫలితాలను అందించడానికి మీరు ఏఐ పద్ధతులను ఎలా ఉపయోగించారో చూపించే ప్రాజెక్ట్‌లు, సాధనాలు మరియు ఉదాహరణలను హైలైట్ చేయండి. Loveable లేదా Replit వంటి మీరు ఉపయోగించే ఏఐ సాధనాల ద్వారా మీ నైపుణ్యాలను ధృవీకరించడం కూడా, యజమానులు మీ సామర్థ్యాలను త్వరగా చూడటానికి సహాయపడుతుంది.

# ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిపై ఏఐ ప్రభావం




కృత్రిమ మేధస్సు తో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ వ్యవస్థలో పెనుమార్పులు సంభవించబోతున్నాయని తాజా అంతర్జాతీయ అధ్యయనం హెచ్చరించింది. సుమారు ప్రతి మూడు ఉద్యోగాల్లో ఒకదానిలో 50 శాతం కంటే ఎక్కువ పనులు జనరేటివ్ ఏఐ ద్వారా అభివృద్ధి (ఆగ్మెంటేషన్) చెందే అవకాశం ఉందని ఈ పరిశోధన వెల్లడించింది. అమెరికాలోని మిన్నెసోటా రాష్ట్ర ఉద్యోగ ధోరణులపై చేసిన ఈ అధ్యయనం.. వేగంగా మారుతున్న భారతీయ జాబ్ మార్కెట్‌కు కూడా వర్తిస్తుంది. రాబోయే కాలంలో పని విధానంలో రాబోయే నిర్మాణాత్మక మార్పులకు సిద్ధంగా ఉండాలని పరిశ్రమలను ఈ నివేదిక హెచ్చరిస్తోంది.

## భారతీయ వర్సిటీ భాగస్వామ్యం

మిన్నెసోటాలోని యూనివర్సిటీ ఆఫ్ సెయింట్ థామస్, నార్త్ స్టార్ పాలసీ యాక్షన్ సంస్థలతో కలిసి భారత్‌కు చెందిన వోక్సెన్ విశ్వవిద్యాలయం ఏఐ రీసెర్చ్ సెంటర్ ఈ పరిశోధనలో కీలక పాత్ర పోషించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా రూపొందించిన 'GenAI Job Intelligence Dashboard'విధాన నిర్ణేతలకు, పరిశ్రమలకు దిక్సూచిలా మారనుంది. వోక్సెన్ ఎంబీఏ విద్యార్థులు సాక్షి పాఠక్, హేమాంగ్ జోషి ఈ డ్యాష్‌బోర్డ్ రూపకల్పనలో డా. అమిత్ కుమార్ బాల్, డా. పూజిత కొండపాకల మార్గదర్శకత్వంలో పాలుపంచుకున్నారు. సంక్లిష్టమైన ఉద్యోగ డేటాను సులభంగా అర్థమయ్యేలా విశ్లేషించే ఈ ప్లాట్‌ఫామ్, ఏఐ ప్రభావం చూపే ఉద్యోగాలను గుర్తించడంలోనూ, మారుతున్న నైపుణ్య అవసరాలను ట్రాక్ చేయడంలోనూ సహాయపడనుంది. ఈ అధ్యయనం ప్రకారం, ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోతారనే ఆందోళన కంటే, పనుల స్వరూపం మారుతుందనే అంశాన్ని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. 'ఏఐ అంటే ఉద్యోగ నష్టం కాదు, పనుల పునర్నిర్వచనం, కొత్త అవకాశాల సృష్టి' అని వోక్సెన్ ఏఐ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. హేమచంద్రన్.కె పేర్కొన్నారు. ఏఐ సాంకేతికతకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మార్చుకోలేని సంస్థలు భవిష్యత్తులో వెనుకబడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా వర్క్‌ఫ్లో మార్పులు, డేటా ఆధారిత నిర్ణయాలు, ప్రతిభా వ్యూహాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

## రీ-స్కిల్లింగ్ అనివార్యం!

వ్యాపార సంస్థలు ఏఐని విస్తృతంగా అవలంబిస్తున్న తరుణంలో రీ-స్కిల్లింగ్ (మళ్లీ నైపుణ్యం పొందడం), మానవ వనరుల ప్రణాళిక, విద్యా విధానాల సమన్వయం అత్యవసరంగా మారాయి. విద్యాసంస్థలు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, వోక్సెన్ విద్యార్థుల మాదిరిగా నిజజీవిత డేటాతో పని చేస్తూ భవిష్యత్ సవాళ్లకు సిద్ధం కావాలని ఈ ప్రాజెక్టు స్పష్టం చేస్తోంది. అదే సమయంలో, ఆవిష్కరణలకు, ఉద్యోగుల సంక్షేమానికి మధ్య సమతుల్యత పాటిస్తూ, బాధ్యతాయుతమైన ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ అధ్యయనం ప్రభుత్వాలను, సంస్థలను కోరుతోంది.

# స్నాన యంత్రం

## హ్యూమన్ వాషింగ్ మెషీన్ ఇది ధర 3 కోట్లు

అధునాతన సాంకేతికత, ఆవిష్కరణలకు నిలయమైన జపాన్‌లో మరో వినూత్న సాధనం రూపుదిద్దుకుని విశ్వవిపణిలోకి అడుగుపెట్టింది. హాయిగా నచ్చిన సంగీతం వింటూ, సినిమా చూస్తూ కేవలం 15 నిమిషాల్లో అత్యంత శుభ్రంగా స్నానం పూర్తిచేయాలనుకునే వారి కోసం ‘ ఏ సైన్స్ కో’ సంస్థ ప్రపంచంలోనే తొలిసారిగా మానవ వాషింగ్ మెషీన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇటీవల ఒసాకా నగరంలో ‘ఎక్స్‌పో-2025’లోనూ దీని నమూనాను ప్రదర్శించగా ఇప్పుడిది మార్కెట్లోకి వచ్చింది. దీని ధర మూడు కోట్ల రూపాయలు.

### కష్టపడకుండా చక్కటి స్నానం

ఎలాంటి ఇబ్బంది లేకుండా హాయిగా స్నానంకానిచ్చేలా ఈ వాషింగ్ మెషీన్‌ను డిజైన్‌చేశారు. చూడ్డానికి యుద్ధవిమాన కాక్‌పిట్‌లాగా తోచినా ఇది వాస్తవానికి పారదర్శక పదార్థంతో చేసిన ఒక పాడ్. 2.3 మీటర్ల పొడవైన ఈ పాడ్‌లో తల కాస్తంత ఎత్తులో ఉండేట్లు పడుకున్నాక పైన మూత మూసుకుంటుంది. సగం వరకు గోరువెచ్చని స్వచ్ఛమైన నీరు నిండాక అత్యంత వేగంతో నీరు శరీరమంతా చిమ్ముతుంది. వేగం ధాటికి చర్మం మీది మట్టి, మృతకణాలు చెల్లాచెదురవుతాయి. ఈ నీటికి బ్యాక్టీరియావంటి హానికారక సూక్ష్మజీవులను చంపేసే ఔషధ గుణముంది. అసౌకర్యంగా అనిపిస్తే మనసును ఆహ్లాదపరచడానికి ఎదురుగా ఎల్‌ఈడీ తెరలు సిద్ధంగా ఉంటాయి. నచ్చిన పాట, సినిమా, సంగీతం వెనువెంటనే వినే ఏర్పాట్లు ఉన్నాయి. శరీర ఉష్ణోగ్రతకు తగ్గట్లు నీటి వేడిశాతం మారుతుంది. తుంపర్లు సైతం తమ వంతు కృషిచేస్తూ స్నానంచేసే వ్యక్తి బడలికను పోగొడతాయి. అత్యంత సూక్ష్మ బుడగలు చర్మం మీది మృతకణాలు, చెడు రసాయనాలు, జిడ్డును మటుమాయం చేస్తాయి. ఈ మొత్తం స్నానపర్వం 15 నిమిషాల్లోనే ముగుస్తుంది. శరీరంలో ఏ భాగంలో ఇంకా మురికి ఉండిపోయిందో అప్పటికప్పుడు తనిఖీచేసే బయోమెట్రిక్ స్కానర్లను సైతం ఈ వాషింగ్ మెషీన్‌లో అమర్చారు. దీంతో అసమగ్రంగా స్నానం కానిచ్చేశామన్న భావన అస్సలు కలగదు.

### మూడింటి కలబోత

స్నానం, స్పా, ఆరోగ్య స్కానింగ్.. ఇలా మూడింటి కలబోతగా తయారైన ఈ వాషింగ్ మెషీన్‌కు మిరాయ్ నింజెన్ సెంటకుకీ అని పేరు పెట్టారు. జపనీస్ భాషలో మిరాయ్ అంటే భవిష్యత్తు, నింజెన్ అంటే మనిషి, సెంటకుకీ అంటే శుభ్రపరచడం. పూర్తిస్థాయిలో ఆటోమేటిక్‌గా పనిచేసే వ్యక్తిగత స్నానగదిలా ఇప్పుడిది ఇంటర్నెట్‌లోనూ హల్‌చల్ చేస్తోంది. 3 కోట్లరూపాయలు పెట్టి కొనే వ్యక్తులు ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ఉన్నారని కంపెనీ అధికారప్రతినిధి సచికో మయూకురా చెప్పారు. విలాసవంత రిసార్ట్‌లు, లగ్జరీ హోటళ్లు, రెస్టారెంట్లు, వెల్‌నెస్ సెంటర్లు, సంపన్నులు దీనిని కొనేందుకు అమితాసక్తి కనబరుస్తున్నారని ఆమె వెల్లడించారు.




NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .